
Licensed to post without Prepayment No. J/Nellore/003/15-17 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 29.05.2015, శుక్రవారం సంపుటి : 34 సంచిక : 52 పేజీలు : 12, వెల : ₹ 5




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com



### ఇక పెత్తనం

# రవి'చంద్రు'లదే



- జిల్లాకు ఒకేసారి రెండు ఎమ్మెల్సీలు
- జిల్లా పార్టీలో తగ్గనున్న నారాయణ హవా

**ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఊహించలేనిదే రాజకీయం. ఇక్కడ పడేవాళ్లు పడుతుంటారు, లేచేవాళ్లు లేస్తుంటారు. పడిలేచే వాళ్లకయితే కొదవే లేదు. రాజకీయాల్లో వైభోగమైనా, వైరాగ్యమైనా శాశ్వతం కాదు. తాత్కాలికంగా పదవులను చూసుకుని విర్రవీగితే రేపు పదవులు కోల్పోయాక అనాథలుగా మారుతారు. పదవులు రాలేదని నిరాశ చెందక పోరాడితే, ఏదో ఒక రోజు పదవులు వాటంతటవే వెతుక్కుంటూ వస్తాయి. దీనికి జిల్లాలో ఇద్దరు నాయకులు ఉదాహరణగా నిలుస్తున్నారు. ఒకరు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అయితే ఇంకొకరు బీద రవిచంద్ర.**


ఒకే సమయంలో ఒకే జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ నాయకులకు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వడం ద్వారా చంద్రబాబు ఒక మంచి పనే చేసాడని చెప్పొచ్చు. జిల్లాలో మొదటగా ఎమ్మెల్సీలు ఇవ్వాలంటే ఈ ఇద్దరికీ ఇచ్చాకే ఇంకెవరికైనా ఇవ్వాలి. పార్టీ ప్రతిపక్షంలో వున్న పదేళ్లు పార్టీ కోసం కష్టపడ్డారు. ఈ పార్టీలో ఉంటే ఇక భవిష్యత్ ఉండదని ఆ పార్టీ నాయకులు చాలామంది ఇతర పార్టీలలోకి జంప్ చేసినా వీళ్లిద్దరూ తెలుగుదేశం ఆఫీసు గడప దాటలేదు. పార్టీ పట్ల అంత చిత్తశుద్ధి చూపించారు.

2014ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చాక మొదట న్యాయం జరగాల్సింది కూడా వీరిద్దరికే! కాని ఆర్థిక వ్యవహారాల మూలంగా ప్రాధాన్యత సంతరించుకున్న పి.నారాయణ మొదటే ఎమ్మెల్సీని, మంత్రి పదవిని కొట్టేసాడు. ఏడాది కాలంగా ఎమ్మెల్సీల విషయంలో సోమిరెడ్డికి, బీదకు నిరాశ ఎదురవుతూ వచ్చింది. రెండు నెలల క్రితం ఎమ్మెల్యేల కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అయితే బీద రవిచంద్రను ఖరారు చేసి చివరి నిమిషంలో తప్పించారు.

ఇక జిల్లాకు ఎమ్మెల్సీ పదవులే ఇవ్వరనుకున్న ఈ తరుణంలో ఒకేసారి సోమిరెడ్డికి, బీదకు ఇవ్వడం జిల్లాలోని పార్టీ కార్యకర్తలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. జిల్లాలో మంత్రిగా నారాయణ వున్నా లేనట్లే లెక్క. ఆయనకు రాజధాని తప్ప జిల్లా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు పట్టవు. సామాన్య జనానికే కాదు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కూడా దొరకని మనిషి. ఆయన వ్యాపారమేంటో, ఆయన చీకటి పర్యటనలేంటో... ఆయన లోకం ఆయనది. ఇంతవరకు (మిగతా 11వ పేజీలో)

### మళ్లీ కడప జిల్లాగా...

# వైయస్ఆర్ జిల్లా?



పేర్లు పెట్టడం, పేర్లు మార్చడం... చంద్రబాబు ప్రభుత్వం ప్రస్తుతం చేస్తున్న అతిపెద్ద పని ఇదే! ఈ ఏడాది పాలనలో ఇంతకుమించి చేసింది ఏమీ లేదు. రాజధానికి అమరావతి అని పేరు పెట్టారు. దివంగత నేత వై.యస్.రాజశేఖరరెడ్డి హయాంలో అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాల పేర్లు మార్చారు. కొత్తగా పెట్టిన పథకాలకు పేర్లు పెట్టడంలో అర్థముంది. పాత పథకాలకు కొత్త పేర్లు పెట్టడమే చంద్రబాబు చేసిన ఘనకార్యం. (మిగతా 11వ పేజీలో)



### మహానాడు వేదికపై...

# లోకేష్ జోష్!




**రాజకీయ నాయకులకు ప్రధానంగా రెండు అంశాల మీద ఆసక్తి ఉంటుంది. ఒకటి అధికారం, రెండోది వారసత్వం. మరీ కక్కుర్తిపడే వాళ్లకు డబ్బు మూడో అంశమవుతుంది. మన దేశంలో వారసత్వ సంస్కృతి బలంగా వేళ్లూనుకు పోయింది. ఒకప్పుడు రాజులు సంపాదించిన ఆస్తులను తమ బిడ్డలు అనుభవించాలని ఎలా ఆరాటపడేవాళ్లో, ఇప్పుడు తాము అనుభవిస్తున్న పదవులను తమ బిడ్డలు కూడా అనుభవించాలని ఆశపడుతున్నారు. అందుకే రాజకీయ నాయకులు తమ బిడ్డలకు ఉగ్గుపాల స్టేజీ నుండే రాజకీయ నడకలు నేర్పిస్తున్నారు.**

ప్రస్తుతం చంద్రబాబుకు కూడా ఈ వారసత్వ మమకారమే పెరిగిపోయింది. వయసు మీద పడుతుండడం, ఇక ఎక్కువ కాలం ఉత్సాహంగా పనిచేసే అవకాశం లేకపోవడంతో ఆయన తన ఏకైక కుమారుడు లోకేష్‌ను తన రాజకీయ వారసుడిగా తెరమీదకు తెచ్చాడు. 2009 ఎన్నికల్లోనే లోకేష్ పాక్షికంగా రాజకీయాలలోకి వచ్చాడు. అప్పుడు పార్టీ అధికారంలోకి రాకపోవడంతో కొంత వెనక్కి తగ్గాడు. 2014ఎన్నికలప్పుడు మాత్రం పార్టీ కోసం పూర్తిస్థాయిలో పనిచేసాడు. పార్టీ అధికారంలోకి వచ్చాక లోకేష్ స్పీడ్ పెంచాడు. ఒకరకంగా చంద్రబాబే ఆ విధంగా ప్రోత్సహించాడు. పార్టీలో గాని ప్రభుత్వ పరంగా గాని చాలా కీలకనిర్ణయాలు లోకేష్ ద్వారానే జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాలను నడపడంలో లోకేష్ మంచి అనుభవజ్ఞుడిలా పనిచేస్తున్నాడు. కాబట్టి పార్టీలో లోకేష్‌కు కీలక బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్లు ఈమధ్య కాలంలో ఎక్కువయ్యాయి.

ముఖ్యంగా నిన్న హైదరాబాద్‌లో జరిగిన మహానాడులో చంద్రబాబు కంటే లోకేష్ జోష్ ఎక్కువగా కనిపించింది. మహానాడు వేదిక వద్ద ఆయన ఫోటోలే ఎక్కువగా దర్శనమిచ్చాయి. మహానాడులో నేతల ప్రసంగాలలో సైతం లోకేష్ నాయకత్వం అవసరమనే డిమాండ్లు కనిపించాయి. ఇవన్నీ చంద్రబాబు చేయించినవే! లోకేష్‌కు కీలకబాధ్యతలు అప్పగించడానికి మహానాడును ఒక వేదికగా వాడుకున్నాడు చంద్రబాబు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లోనే వారసత్వ పిచ్చి ముదిరింది. వ్యక్తిగత భజన పెరిగింది. అలాంటిది ఒక ప్రాంతీయపార్టీలో ఈ పిచ్చి ఉండడం పెద్దగా సమస్య కాదు. కాకపోతే, ఎన్టీఆర్ పెట్టిన పార్టీలో ఆయన నిఖార్సయిన వారసులకు దిక్కు లేకుండా పోయిందనేది నందమూరి అభిమానుల బాధ.

# ఆత్మస్థైర్యం ముందు వైకల్యం బలాదూర్..

ఆత్మస్థైర్యంతో వున్నవారికి అంగవైకల్యం అనేది సమస్య కాదని, ఎంతటి సమస్యనైనా ఆత్మస్థైర్యంతో అధిగమించవచ్చని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం.జానకి అన్నారు. శ్రీహరికోటలో సెంట్రల్ పబ్లిక్‌స్కూల్‌లో 8వతరగతి చదువుతున్న శివల రేవంత్ అనే విద్యార్థికి కలెక్టర్ జిల్లా రెవెన్యూ నిధుల నుంచి లక్షా70వేల రూపాయల చెక్‌ను అందజేశారు. నెదర్ ల్యాండ్‌లో జరిగే పారా ఒలింపిక్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆ విద్యార్థికి కలెక్టర్ ఆ మేరకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. రేవంత్ వికలాంగుడు అయినప్పటికీ ఎంతో ఉత్సాహంతో వీల్‌ఛెయిర్ పోటీల్లో నైపుణ్యతను ప్రదర్శిస్తూ, పారా ఒలింపిక్ క్రీడల్లో పాల్గొనేందుకు ఉత్సాహం చూపడంతో, జిల్లా కలెక్టర్ స్పందించి ఆ వికలాంగ బాలునికి ఈ ఆర్థికసాయం అందజేయడం విశేషం.

# తాగి నడిపితే... నేరుగా జైలుకే!

## జిల్లా ఎస్పీ గజరావు భూపాల్


మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇక జైలే గతి అని జిల్లా ఎస్పీ గజరావు భూపాల్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు అమల్లోకి వస్తున్నాయని ఆయన అన్నారు. సోమవారం నాయుడుపేట పాతబస్టాండు వద్ద ఆయన వాహనాల డ్రైవర్లతో సమావేశం నిర్వహించి, వాహనాల ప్రమాదాల వల్ల జరిగే అనర్థాలను వారికి వివరించారు. ప్రాణం విలువ తెలుసుకుని మసలుకోవాలన్నారు. వాహనాలు నడపడంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. ప్రమాదంలో ఏ వ్యక్తి మరణించినా, వారి కుటుంబానికి కోలుకోలేని నష్టం వాటిల్లుతుందని అందరూ అర్థం చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, కారులో ప్రయాణించేవారు సీటుబెల్టు ధరించాలని, ఆటోల్లో ఎక్కువ మందిని ఎక్కించుకోకూడదని, జాతీయ రహదారులపై ఎక్కడంటే అక్కడ చిత్తం వచ్చిన రీతిగా వాహనాలను నిలబెట్టకూడదని ఆయన తెలిపారు. జూలై నెల 1వ తేది నుంచి మోటార్‌సైకిలిస్టులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, వాహనాలను నడిపే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్స్‌లు పొందివుండాలని, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీవ్రంగా వుంటాయని ఎస్పీ హెచ్చరించారు. చిన్న చిన్న జాగ్రత్తలను తీసుకున్నా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీఓ సుధాకర్ రెడ్డి, ఆర్డీఓ బాబయ్య, డిఎస్పీ శ్రీనివాసులు, మునిసిపల్ ఛైర్‌పర్సన్ శోభారాణి, తహశీల్దార్ ఉమాదేవి, కమిషనర్ ప్రసాద్ నాయుడు, సిఐ రత్తయ్య, ఎస్‌ఐలు ఆంజనేయరెడ్డి, సుబ్బారావు, శివశంకరరావు, ఆర్‌ఐ సాయి సుధాకర్, కౌన్సిలర్లు రేవతి తదితరులు పాల్గొన్నారు.

# అన్నతో పాటు మృత్యు ఒడిలోకి..

అన్నా చెల్లెళ్ల అనురాగబంధం ఎంత ఆత్మీయమైనదో..ఎంత బలీయంగా వుంటుందో నిరూపించే సంఘటన ఇది. అన్న వడదెబ్బతో మృత్యువాత పడితే, అన్న లేని లోకాన్ని ఊహించుకోలేని ఆ చెల్లెలు అన్నం నీళ్ళు మానేసి, ఏడుస్తూ సొమ్మసిల్లిపోయింది. బంధువులు గుర్తించేసరికే ఆమె కూడా మృత్యువు ఒడిలోకి జారిపోయింది..అన్న చెంతకు చేరిపోయింది. ఈ విషాద ఘటన దొరవారి సత్రం మండలంలోని పూలతోట గ్రామంలో జరిగింది. ఈ గ్రామంలో పొదిలి వెంకటేశ్వర్లునాయుడు అనే వ్యక్తి ఆదివారం వడదెబ్బకు గురై మరణించగా, ఆ శోకాన్ని తట్టుకోలేక చెల్లెలు చెంగమ్మ కూడా ఏడుస్తూ వుండిపోయింది. తోడబుట్టిన అన్న ఇక లేడనే దు:ఖంతో ఆమె శోకసాగరంలో మునిగిపోయింది. సోమవారం ఉదయం కూడా ఆమె అలాగే అన్న కోసం ఏడుస్తూనే శోషతప్పిపోయింది. బంధువులు ఆమెను ఓదార్చడానికి ప్రయత్నించారు. కానీ, అప్పటికే ఆమె మరణించింది. ఈ విషాద సంఘటన పూరంతటినీ కంటతడిపెట్టించింది. మృత్యువుకు చేరువైన ఆ అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని చూసి అందరూ చలించిపోయారు.

సింహపురి సమాచారం




## ఉన్నపళంగా
# ఖాళీ చేయమంటే ఎలా?

ఉన్నపళంగా క్వార్టర్స్‌ను ఖాళీ చేయమంటే ఎలా, పోలీసోళ్లకు బయట బాడుగ ఇళ్లను కూడా ఇవ్వడం లేదు, తమ సమస్యలు ఎస్పీ గారికి చెప్పుకోవాలంటూ సోమవారం ఉమేష్‌చంద్ర మెమోరియల్ హాలు బయట ఏఆర్ పోలీసు కుటుంబాలకు చెందిన మహిళలు గుంపులుగా చేరి ఎస్పీని కలిసేందుకు పోటీపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న స్పెషల్ బ్రాంచ్, ఏఆర్ డిఎస్పీలు, పోలీసు అధికారుల సంఘం సభ్యులు వారిని అడ్డుకున్నారు. సమస్య ఏమిటంటూ ప్రశ్నించారు. జిల్లా పోలీసు కార్యాలయం నిర్మాణానికి ప్రస్తుతం ఏఆర్ కానిస్టేబుల్స్‌కు ఇచ్చిన క్వార్టర్స్ సమీపంలో పలు భవనాలను తొలగించేందుకు అక్కడ నివాసం ఉంటున్న తమను ఖాళీ చేయించి నవాబుపేటలో ఉన్న క్వార్టర్స్‌కు వెళ్లాలని జిల్లా పోలీసులు ఏఆర్ పోలీసు కుటుంబాల వారికి సూచించారని, ఉన్నట్లుండి క్వార్టర్స్‌ను ఖాళీ చేయమంటే ఎలా అని తమ సమస్యలు ఎస్పీకి తెలుపుకోవాలన్నారు. దీంతో పోలీసు అధికారులు గ్రీవెన్స్ జరుగుతున్న సమయంలో ఇలా వ్యవహరించడం తగదని నచ్చజెప్పి వారిని పంపించివేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ, అదనపు ఎస్పీ రెడ్డిగంగాధర్, ఎస్బీ డిఎస్పీ జయరామసుబ్బారెడ్డి, ఏఆర్ క్వార్టర్స్‌కు వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# సివిల్ ఇంజనీర్స్ స్పోర్ట్స్ మీట్

ది కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్, ఆర్కిటెక్ట్స్ అండ్ ఎల్‌బిఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీ ఉదయం 10గంటల నుండి స్పోర్ట్స్‌మీట్‌ను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు తోట నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలలో అసోసియేషన్ ఇంజనీర్స్, వారి పిల్లలు, సిబ్బంది, నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మేయర్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ యం. ద్వారకానాథ్, జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్‌అహ్మద్, మాజీఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు.



# ప్రజల నోట్లో విషపు నీళ్ళు పోయొద్దు

నెల్లూరు నగరప్రజల దాహార్తి తీర్చేందుకు దివంగత నేత వై.యస్.రాజశేఖరరెడ్డి సహకారంతో నిర్మించిన సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు కొందరి వ్యాపార ప్రయోజనాల వల్ల కాలుష్యపు కాసారంగా మారుతోందని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మే28వ తేదీన ఆయన పొట్టేపాలెం కంబాల తూము, కొండ్లపూడి గ్రామాలలో పర్యటించారు. దొడ్ల డెయిరీ నుండి విడుదలయ్యే రసాయన వ్యర్థాలు నెల్లూరు ట్యాంకు సప్లయ్ ఛానెల్‌లో కలుస్తున్న వైనాన్ని ఆయన గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగేనీళ్లను విషమయం చేసి వాటిని ప్రజల గొంతులో పోయొద్దని కోరారు. జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి ఆయా పరిశ్రమల నుండి విడుదలయ్యే కాలుష్యాన్ని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, 15రోజుల లోపు చర్యలు తీసుకోకపోతే సంబంధిత అధికారులను కోర్టు కీడుస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బండి శ్రీకాంత్‌రెడ్డి, చెన్నారెడ్డి వెంకటరమణారెడ్డి, ముత్యాల సుబ్రహ్మణ్యం, బి.శ్రీనివాసయాదవ్, పి.రామసుబ్బారెడ్డి, వై.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అదృష్టం అలా ఎదురొచ్చింది!



ఎమ్మెల్సీ వస్తుందని నూటికి నూరు శాతం ఖాయమైన సందర్భాలలో బీద రవిచంద్రకు ఎమ్మెల్సీ రాలేదు. నూటికి నూరుపాళ్లు ఇక రాదు అనుకున్న తరుణంలో తలవని తలంపుగా ఆయనను ఎమ్మెల్సీ వరించింది. రాజకీయాలలో మిరాకిల్స్ అంటే ఇదే! ఈ దఫాలో రవిచంద్రకు ఎమ్మెల్సీ రావడం అనూహ్య పరిణామమే. మొన్న యాదవుల కోటాలో తిప్పేస్వామికి ఇచ్చాక ఇక ఆ సామాజికవర్గానికి చెందిన రవిచంద్రకు ఎమ్మెల్సీ లేదనుకున్నారు. అదీగాక ఇటీవలే రెండోసారి కూడా జిల్లా పార్టీ బాధ్యతలు ఆయనకే అప్పగించడంతో ఎమ్మెల్సీ ఆశలు సన్నగిల్లాయి. మొదట ప్రకటించిన జాబితాలో ఆయన పేరు కూడా లేదు. దీంతో చంద్రబాబు ఆయనను పరిగణనలోకి తీసుకోలేదని అర్థమైపోయింది. అయితే ఇక్కడే రవిచంద్రకు అనుకోని అదృష్టం ఎదురైంది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపకి చేసిన వారిలో జూపూడి ప్రభాకర్‌రావుకు ఈ రాష్ట్రంలో ఓటు లేకపోవడం అనేక మలుపులకు దారితీసింది. అదే సమయంలో మహిళా కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన అనూరాధ రెండేళ్ల ఎమ్మెల్సీని తీసుకోవడానికి ఆసక్తి చూపలేదు. దీంతో కొత్తగా ఒక మహిళను, ఒక వెనుకబడిన వర్గానికి చెందిన వారిని తెరమీదకు తేవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో మహిళల కోటాలో మాజీస్పీకర్ ప్రతిభా భారతిని ఎంపిక చేశారు. క్రితం సారే బీద రవిచంద్రకు ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పి ఆఖర్లో ఎగ్గొట్టడంపై అనేక విమర్శలు వచ్చాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు రెండో ఆలోచనకు తావులేకుండా మిగిలిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీద రవిచంద్రను ప్రకటించారు. జూపూడికి ఈ రాష్ట్రంలో ఓటు లేకపోవడం, పంచుమర్తి అనూరాధ రెండేళ్ల ఎమ్మెల్సీని తీసుకోవడానికి నిరాకరించడం బీద రవిచంద్రకు కలిసొచ్చింది.

# శ్రీసిటీలో ఉత్సాహంగా 'స్వచ్ఛభారత్'



మే 27వ తేదీన తడలోని శ్రీసిటీలో గల ఆస్ట్రోటెక్ స్టీల్ పరిశ్రమలో 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ డెవలప్‌మెంట్ కమిషనర్ ఏ.కె.చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డెవలప్‌మెంట్ కమిషనర్ పి.యస్.బి.శాస్త్రి, సంస్థ ఎం.డి అరుణ్‌మిరండా, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు. ఫ్యాక్టరీకి సంబంధించిన వ్యర్థాలను, చెత్తా చెదారాన్ని ఏరివేసి ఆవరణను శుభ్రంగా ఉంచడమేకాక మొక్కలు కూడా నాటారు. స్వచ్ఛభారత్‌ను చక్కగా నిర్వహించిన ఈ సంస్థ యాజమాన్యాన్ని శ్రీసిటి యం.డి.రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో అభినందించారు.


బ్రహ్మయ్య కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్

BRAHMAIAH COLLEGE OF ENGINEERING, NORTH RAJUPALEM, NELLORE

Affiliated to JNT University, Anantapur and Approved by AICTE, New Delhi

ఎన్‌హెచ్-5, నార్తురాజుపాళెం, కొడవలూరు మండలం, నెల్లూరు జిల్లా

సెల్: 7207207072, 9642346686, 9963188292 ఫ్యాక్స్: 08622-215218

Courses Offered :

B.TECH
- CIVIL - 60
- MECH - 60
- ECE - 180
- EEE - 120
- CSE - 60

M.TECH
- M.TECH (POWER ELECTRONICS)
- M.TECH (MACHINE DESIGN)
- M.TECH (COMPUTER SCIENCE ENGINEERING)

M.B.A
- MBA - 180

Diploma Courses
- CIVIL - 60
- MECH - 60

* జిల్లాలోనే ప్రప్రథమంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన గదులలో విద్యాబోధన
* అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యా బోధన
* చాప్టర్‌వైజ్‌గా జెఎన్‌టియూ తరహాలో పరీక్షల నిర్వహణ
* అత్యాధునిక వసతులతో విశాలమైన ల్యాబొరేటరీ సౌకర్యం
* 24 గంటల డిజిటల్ లైబ్రరీ సదుపాయం
* విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ సదుపాయం
* రుచికరమైన భోజనం కలిగిన మెస్ సదుపాయం
* 24 గంటలు మినరల్ వాటర్ సౌకర్యం
* జిల్లా నలుమూలల నుండి బస్సు సౌకర్యం
* అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్య చికిత్స
* అద్భుతమైన ఉపాధి అవకాశాలు
* వైఫై ఇంటర్నెట్ సౌకర్యం
* సువిశాలమైన క్రీడా ప్రాంగణం



G.BRAHMAIAH
Chairman& President

* ఇంటర్‌లో 900 పైన మార్కులు వచ్చి, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కలిగిన విద్యార్థులకు బ్రహ్మయ్య ఇంజనీరింగ్ కళాశాలలో 4 సం॥లు హాస్టల్‌లో ఉచిత భోజన సదుపాయం కలదు.
* హాస్టల్‌లో చేరకుండా ఇంటి వద్ద నుండి వచ్చు విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.
* ఎంసెట్‌లో ర్యాంకు వచ్చిన విద్యార్థులకు (ఫీజు రీఎంబర్స్‌మెంట్ అర్హత ఉన్న విద్యార్థులు) ఏవిధమైన ఫీజులు లేవు. నేరుగా వచ్చి కాలేజిలో చేరవచ్చును.
* హాస్టల్‌లో ఉండు విద్యార్థులకు సంవత్సరానికి 25000/- రూపాయలు మాత్రమే
* మొదటి సం॥ విద్యార్థులకు, బస్సు తిరుగు రూట్లలో ఎక్కడనుండైనా సం॥ రూ.6000/-లు మాత్రమే.
* మేనేజ్‌మెంట్ విద్యార్థులు నేరుగా సంప్రదించి తగిన రాయితీలు పొందవచ్చును.



Dr.K.Subrahmanyam
M.Tech., P.hd
PRINCIPAL
Brahmiah College Of Engg.

PGECET CODE : BCEN 1

EAMCET/ECET/ICET/POLYCET CODE : BCEN





9.0 పైగా G.P.A. సాధించిన మా విద్యార్థులు


GPA 9.8/10 — G.SAIMANASA H.T. NO. 1517107764


GPA 9.8/10 — R. SASYA PRIYA H.T. NO. 1517107545


GPA 9.7/10 — J. AJITHA PRIYA H.T. NO. 1517108284


GPA 9.7/10 — M. GOURI PRIYA H.T. NO. 1517107533


GPA 9.7/10 — G. KEERTHI PRIYA H.T. NO. 1517109049


GPA 9.7/10 — CH. PAVANI H.T. NO. 1517107738


GPA 9.7/10 — K. ROSHINI H.T. NO. 1517107567


GPA 9.7/10 — Y. PATRICK H.T. NO. 1517108300


GPA 9.7/10 — S. SAI KRISHNA TEJA H.T. NO. 1517108073


GPA 9.5/10 — P. JATHIN PANDEY H.T. NO. 1517108987


GPA 9.5/10 — SK. SARIF H.T. NO. 1517107549


GPA 9.5/10 — J. SRI VASTHAV H.T. NO. 1517109015


GPA 9.3/10 — CH. JHANSI H.T. NO. 1517107563


GPA 9.3/10 — CH. JYOTHSNA H.T. NO. 1517107459


GPA 9.3/10 — B. SRAVYA H.T. NO. 1517108196


GPA 9.3/10 — S. HARSHA VARDHAN H.T. NO. 1517107461


GPA 9.3/10 — SK. SHOAIB AHAMED H.T. NO. 1517108005


GPA 9.2/10 — D. HAVILAH H.T. NO. 1517107523


GPA 9.2/10 — Y. MOULIKA H.T. NO. 1517108260


GPA 9.2/10 — N. PAVANI H.T. NO. 1517107716

SSC లో విజయం సాధించిన మా విద్యార్థులకు అభినందనలు


GPA 9.2/10 — S. SANJUTHA H.T. NO. 1517107816


GPA 9.2/10 — V. BHANU YESWANTH H.T. NO. 1517107983


GPA 9.2/10 — P. KAMAL DEEP H.T. NO. 1517107487

ఇంకా మరెన్నో...

ఉన్నతవిద్యను అందించే వేదిక
విద్యార్థి భవితకిదే గొప్ప ఎంపిక



Sri K.V. RATNAM
Chairman

SSC 2015 ఫలితాలలో గతం కంటే మెరుగైన ఫలితాలతో అత్యధిక గ్రేడ్‌పాయింట్లు సాధించి నెల్లూరు విద్యారంగంలో వినూత్న ఒరవడి సృష్టించింది రత్నం గ్లోబల్‌స్కూలింగ్... IIT, Medical Orientation Programmes, Competitive Exams లో మెరుగైన ప్రతిభ కనపరిచేలా ప్రత్యేక Curriculum రూపొందించి విద్యార్థి ఉన్నత చదువులకు బాటలు వేస్తుంది.

SALIENT FEATURES
- Digital smart board teaching with experienced teachers.
- Providing intermediate curriculum concepts, based on MPC. Followed from VIII class under the guidance of eminent teachers.
- More emphasis on competitive exams.

I to X Class — Admissions are in Progress

Dr. Kishore's
RATNAM GLOBAL SCHOOLING
@ Dr. C.V. RAMAN (E.M) HIGH SCHOOL

Behind Govt. Women's Polytechnic, Saraswathinagar, Dargamitta, Nellore.
Cell : 8520968040, 9246433550, 7842828953, 9032080033

## 'ప్రభా'తం

ఎన్ని మార్కులు వచ్చాయనేదానికంటే... రిమార్కు లేకుండా ఉండడం చాలా ముఖ్యం అన్నది పెద్దల మాట. విద్యార్థులకు మంచి నడవడికను బోధించే ఉపాధ్యాయులు చెప్పే మాట కూడా ఇదే. అయితే, దేశపాలన విషయంలో అలా కాదు, అటు మార్కులూ రావాలి.. ఇటు రిమార్కు రాకుండా చూడాలి.. అప్పుడే అది భేషైన పాలన కింద లెక్క.. ఇప్పుడు మోడీ ఏడాది పాలనలో మంచి మార్కులు సాధించడమే కాక, ఎలాంటి అవినీతి రిమార్కు లేకుండా పాలన సాగించి, 'స్వచ్ఛ పాలన' ద్వారా తన ప్రత్యేకతను చాటుకున్నారు. సుపరిపాలనకు మార్గం సుగమం చేసి.. దటీజ్... మోడీ!.. అన్పించుకున్నారు.

అసలే, గత యుపిఏ హయాంలో దేశంలో పేరుకుపోయిన అవినీతి, అరాచకం అంతాఇంతా కాదు. అయినా అన్ని సమస్యల సవాళ్ళనూ ఎదుర్కొని మోడీ విజయకేతనం ఎగురవేస్తూ ధీరగంభీరంగా ముందుకు సాగిపోతూనే వున్నారు. దాదాపు మూడు దశాబ్దాల సుదీర్ఘ కాలం తర్వాత, దేశంలో వేళ్లూనుకుని వున్న కాంగ్రెస్ పాలనకు స్వస్తిపలికి దేశప్రజలు బిజెపికి పూర్తిస్థాయిలో మెజార్టీ ఇవ్వడంతో, భారత ప్రధానిగా నరేంద్రమోడీ పాలనా పగ్గాలు చేపట్టారు. అప్పటిదాకా వున్న అన్ని అవ్యవస్థలకూ, అస్తవ్యస్త పాలనకూ ముగింపు పలికి, ప్రధాని నరేంద్రమోడీ ఒక సరికొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ, తన పాలన సాగించడం ప్రారంభించి ఇప్పటికి ఏడాది పూర్తయింది. దేశంలో అత్యున్నతమైన ప్రధాని పదవిని అధిష్టించినా, 'నేను ప్రధానమంత్రిని కాదు.. ఈ దేశానికి ప్రధాన సేవకుణ్ణి' అంటూ ఎంతో విన్రమంగా ప్రకటించడం ఒక్క మోడీకే చెల్లింది. దేశప్రజల ఆశల దీపంగా వెలుగొందుతూ, ప్రజలకు సుపరిపాలన అందించాలనే దృఢమైన కార్యదీక్షను చేపట్టి మే నెల 26వ తేదీ నాటికి సరిగ్గా ఏడాదైంది. అయితే, కేవలం ఒక్క ఏడాదిలోనే దేశవ్యాప్తంగా అన్ని వ్యవస్థలనూ పూర్తిస్థాయిలో చక్కదిద్దడం ఎవరి వల్లా కాదు. అలాంటి మంత్రదండం ఎవరి చేతుల్లోనూ వుండదు కూడా. అందులోనూ, గత కాంగ్రెస్ కాలంలో దేశపాలనంతా అవినీతిమయంగా, కుంభకోణాల పుట్టగా తయారైవున్న నేపథ్యంలో, మోడీ రాక ప్రజలందరికీ ఆనందాన్ని కలిగించింది. ఆయన మాటంటే చాలు ప్రజల్లో ఆనందాతిరేకాలు వెల్లువెత్తాయి. ఆయన ప్రసంగాలకు కరతాళధ్వనులు మారుమ్రోగిపోయాయి. ఆయన మాటలు, చేతలు అన్నీ ప్రజల మనసులను బాగా ఆకట్టుకున్నాయి. అవే ఆయనను అత్యున్నత శిఖరానికి చేర్చాయి. భారత ప్రధానిగా ప్రధాన సోపానాలు వేశాయి.

మోడీ ప్రధాని కాగానే, ప్రజల్లో ఆశలు చిగురించాయి. అటు దేశభక్తి, ఇటు చిత్తశుద్ధి కలిగిన ఏకైక నేత మోడీ అనే నమ్మకం ప్రజలకు కలిగింది. అందరి ఆకాంక్షలకు తగ్గట్టుగానే సరిగ్గా..ఈ ఒక్క ఏడాదిలోనే ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని మోడీ నిలబెట్టుకున్నారు. అందుకు ఆయన రాత్రింబవళ్ళూ శ్రమించారు. పాలనాపరంగా ఎన్నో సంస్కరణలు చేపట్టారు. అవినీతి మచ్చ లేకుండా స్వచ్ఛ పాలనకు శ్రీకారం చుట్టారు. ప్రజలకు జవాబుదారీగా వుండేందుకు ఎన్నో విధాలైన పరిపాలనా మార్పులకు అంకురార్పణ చేశారు. విధానాల రూపకల్పనలో సరికొత్త సంచలనాలు సృష్టించారు. ప్రధాని కార్యాలయంలోనూ, అటు అధికారులు ఇటు మంత్రుల స్థాయిలోనూ, వారి పనితీరులోనూ పెనుమార్పులు తెచ్చారు. అన్నిటికంటే ముఖ్యంగా దేశవిదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశంలో మౌలిక సదుపాయాలను పెంచి, పారిశ్రామికీకరణకు మార్గం సుగమం చేశారు. ప్రాధాన్యతా రంగాలైన నీరు, ఇంధనం, ఆరోగ్యం, విద్య, రహదారుల వంటివాటికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ఆర్థికరంగాన్ని పటిష్టం చేసి, ఉపాధి అవకాశాలను విస్తరించి, ప్రజల జీవన ప్రమాణాల్లో మంచి మార్పులు తెచ్చేందుకు కృషిని ప్రారంభించారు. మేకిన్ ఇండియా, స్వచ్ఛభారత్, డిజిటల్ ఇండియా వంటి సరికొత్త పథకాలతో ముందుకు వచ్చి, దేశ ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా, స్వచ్ఛపాలనే ఆశయంగా.. శ్రేష్టభారత్ లక్ష్యంగా పనిచేస్తూ అందరి ప్రశంసలూ అందుకుంటున్నారు. హామీలు ఇచ్చి మర్చిపోవడం కాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ, చెప్పిన మాటలను చేతల్లో చూపుతూ ప్రజలందరి అభిమానాన్నీ చూరగొంటున్నారు. దేశ ఆర్థికవ్యవస్థను చక్కదిద్దేందుకు, దేశప్రజలకు మరింతగా మెరుగైన పాలన అందించేందుకు ఎప్పటికప్పుడు కృషి చేస్తూనే వున్నారు.

అంతేకాదు, ఎంతో కీలకమైన విదేశాంగ విధానంలో గతంలో ఎన్నడూ లేనంతగా ప్రధానిగా పదవినధిష్టించాక మోడీ 18 దేశాల్లో పర్యటించడం, వెళ్ళిన చోటల్లా ఆయనకు ఘన స్వాగతాలు పలకడం ఒక రికార్డు. ప్రపంచంలోనే భారత్‌కు వున్న విశిష్టమైన ఖ్యాతిని ఆయన ఖండఖండాంతరాల్లో దశదిశలా మారుమ్రోగించారు. భారతదేశ ప్రతిష్టను మరింతగా ఇనుమడింపజేశారు. మోడీ పిలుపు మేరకు 'మేకిన్ ఇండియా'కు స్పందించి విదేశాల్లోని పారిశ్రామిక వేత్తలెందరో కోట్లాది రూపాయలను ఇక్కడ పెట్టుబడులుగా పెట్టేందుకు ముందుకువస్తున్నారంటే అది మోడీ కృషి వల్లనే.. మోడీ మాట మీద నమ్మకం వల్లనే. మొత్తం మీద మోడీ పాలన ప్రజలకు మేలైన పాలనే అందిస్తోందని చెప్పవచ్చు. అయితే, పరిపాలన కొంతమేరకు గాడిన పడుతున్నప్పటికీ, నిరుద్యోగం రూపుమాపేందుకు, దేశానికి వెన్నెముకలైన రైతుల సమస్యలు తీర్చేందుకు కృషి చేయాల్సి వుంది. పేదల అభ్యున్నతికి మరిన్ని పథకాలు చేపట్టాల్సివుంది. దేశం ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు చేయాల్సిన కసరత్తు మరెంతో వుంది. అవినీతి అక్రమాలను తరిమికొట్టి, నీతివంతమైన పాలనతో ముందుకు సాగి, అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తూ దేశం సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు చేయాల్సిన కృషి ఇంకా ఎంతో వుంది. ఆ బాటలోనే ఇప్పుడు మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుండడం సంతోషదాయకం. భవిష్యత్తులో మోడీ సారథ్యంలో దేశానికి మరింత మంచిరోజులు వస్తాయనే నమ్మకం.. ఈ ఏడాది పాలనలోనే కలగడం.. ఓ శుభ సంకేతం!...

### 'స్వచ్ఛ'పాలన దిశగా అడుగులు..



దేశప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగానే ఒక్క ఏడాదిలోనే.. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ప్రధాని మోడీ నిలబెట్టుకున్నారు. పాలనా పరంగా ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారు. దేశవిదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశంలో మౌలిక సదుపాయాలను పెంచి, పారిశ్రామికీకరణకు మార్గం వేశారు.. ప్రజల జీవన ప్రమాణాల్లో మంచి మార్పులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. దేశప్రజల అభ్యున్నతే ధ్యేయంగా, శ్రేష్టభారత్ లక్ష్యంగా..తొలి ఏడాది పాలనలోనే అందరి ప్రశంసలూ అందుకుంటున్నారు.

## ఉత్తేజాన్నిచ్చిన జాతీయస్థాయి నృత్యపోటీలు



సంస్కృతి తరంగాలు ఛారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఇటీవల నెల్లూరు టౌన్‌హాల్లో నిర్వహించిన జాతీయస్థాయి శాస్త్రీయ నృత్యపోటీలు కళాకారులకు ఉత్తేజాన్నిచ్చింది. కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, జానపద పోటీల్లో 11రాష్ట్రాల నుంచి కళాకారులు పాల్గొని తమ ప్రతిభా పాటవాలను చాటారు. బహుమతి ప్రదానోత్సవ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సినీనటి, ముత్యాల ముగ్గు ఫేం సంగీత మాట్లాడుతూ ఉత్తేజాన్నిచ్చేది నాట్యమని, సమాజాన్ని జాగృతపరిచి, చైతన్యం వైపు నడిపించేది నాట్యమన్నారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన మాజీఎమ్మెల్యే, రాజధాని నిర్మాణ కమిటి సభ్యుడు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో కళలకు ప్రభుత్వం పెద్దపీట వేయనున్నామన్నారు. నృత్యకళాకారులను ప్రోత్సహిస్తున్న ఈ సంస్థకు బిఎంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించి సినీనటి సంగీత చేతులమీదుగా ట్రస్టు కన్వీనర్ రేణిగుంట రాజశేఖర్‌కు అందరి కరతాళ ధ్వనుల మధ్య వేదికపై అందజేశారు. అనంతరం సినీనటి సంగీత, బీద మస్తాన్ రావు, రేణిగుంట సుమేధ, న్యాయనిర్ణేత హేమలతామూర్తి, యువకళాకారిణి కంభంపాటి శాలినిమిత్రలను ట్రస్టు తరపున సత్కరించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా బి.వి.నరసింహం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మెట్టు రామచంద్రప్రసాద్, నలుబోలు బలరామయ్యనాయుడు, సి.మునికుమార్, కళాకారులు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నృత్యపోటీల్లో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రకటించారు. జానపద నృత్యం జూనియర్స్ విభాగంలో తరుణి నాగప్రియ, పి.తేజోవతి, కె.మౌనిక, సీనియర్స్ విభాగంలో బి.శ్రీనివాసులురెడ్డి, రుతిష్య, ఆమని నాగప్రియ, శాస్త్రీయ నృత్యం జూనియర్స్ విభాగంలో వైష్ణవి, విశ్వశ్రీ, వెంకటసాయి అమృత, సీనియర్స్ విభాగంలో అనన్య శ్రీనివాసన్, జ్యోత్స్న, సునంద బహుమతులను కైవసం చేసుకున్నారు. వీరికి శాలువాలతో పాటు మెమెంటోలు, నగదు పారితోషికం అందజేశారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా హేమలతా మూర్తి, పఠాన్‌సమీర్‌అహ్మద్‌లు వ్యవహరించారు.



ఇటీవల నెల్లూరు టౌన్‌హాల్‌లో 'సృజన' ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీ జయంతి కార్యక్రమంలో నెల్లూరు కవి గుర్రాల రమణయ్యకు శ్రీశ్రీ స్ఫూర్తి పురస్కారం అందజేస్తున్న దృశ్యం.




## గతం కంటే మెరుగు

ప్రధానిగా మన్మోహన్‌సింగ్ పదేళ్ల పాలనకంటే నరేంద్ర మోడీ ఏడాదిపాలన ఎంతో మెరుగ్గా వుంది. ముఖ్యంగా అవినీతి రహిత పాలన కనిపిస్తోంది. విదేశాంగ విధానం గాడిలో పడింది. ముఖ్యమైన దేశాలతో సంబంధాలు బలపడ్డాయి. దేశంలో పారిశ్రామికాభివృద్ధికి బాటలు పడ్డాయి. రైతులు, పేదల కోసం ఉద్దేశించిన కొన్ని కార్యక్రమాలు బాగున్నాయి. ప్రధానిగా మోడీ చాలా కష్టపడుతున్నారు. ఆ కష్టానికి సత్ఫలితాలు రావడానికి ఇంకొంతకాలం పట్టొచ్చు. ప్రజలు వేచిచూడాలి.

**సి.నారాయణస్వామి, చిత్తూరు.**

## ఉచితయాత్రలు అవసరమా?

మింగను మెతుకులేకున్నా మీసాలకు సంపెంగనూనె అన్న చందంగా వుంది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహారం. విభజన వల్ల రాష్ట్రం అసలే అప్పుల్లో వుంది. ఆయన మాత్రం స్పెషల్ ఫ్లైట్లలో తిరుగుతున్నాడు. ఓ పక్క సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఉద్యోగులకు జీతాలు పెంచాడు. అవి చంద్రబాబు ఆస్తులమ్మి ఇచ్చేవి కావు. ప్రజలను చావతన్ని పన్నులు దండి ఇచ్చేవే! ఇవి చాలదన్నట్లు క్రైస్తవులకు ఉచితంగా జెరూసలేం యాత్రలన్నాడు. మతం మనిషి వ్యక్తిగతం అయినప్పుడు ప్రభుత్వ ఖర్చులతో మతపరమైన యాత్రలు చేయించడమేంటి?

**సి.రాజీవి, నెల్లూరు.**

## వృక్షాలను నరికి... గడ్డి పరకలు పెంచి!

ఆధునిక పోకడలు మనిషికి చేటు తెస్తున్నాయి. ఇప్పుడు కాస్తున్న ఎండలకు మానవ తప్పిదాలు ఒక కారణమే. ఉన్న చెట్లను నరికేస్తున్నారు. ఊర్లను కాంక్రీట్ అరణ్యాలుగా మార్చేస్తున్నారు. పాతకాలంలో 50అంకణాల స్థలంలో 20అంకణాలు ఇల్లు కట్టుకున్నా మిగతా స్థలంలో వేప, మామిడి, ఉసిరి, కానుగ, కొబ్బరి చెట్లను పెంచేవాళ్లు. ఆక్సిజన్ బాగుండేది. ఇప్పుడు 50అంకణాలలో అంగుళం కూడా వదలకుండా భవనాలు కట్టేస్తున్నారు. లాన్ల పేరుతో గడ్డి పరకలు నాటుతున్నారు. చెట్లను నరకడం, పెద్ద వృక్షాలను పెంచకపోతుండడం వల్లే పర్యావరణం దెబ్బతింటోంది. ప్రభుత్వాలు కూడా దీనిపై దృష్టిపెట్టి కొత్త భవనాలు నిర్మాణంలో వున్నప్పుడు కనీసం 20శాతం స్థలాన్నన్నా వదిలి చెట్లు పెంచేలా చూడాలి.

**బి.సి.జీవిత, నెల్లూరు.**

# నేతల్లో నిస్తేజం... కార్యకర్తల్లో నిర్వేదం

## మినీ మహానాడులో బయల్పడ్డ వాస్తవం




**పదేళ్ల ప్రతిపక్షంలో ఉండి పోరాడారు. జెండాలు మోసారు. జిందాబాద్‌లు కొట్టారు. బ్యానర్లు కట్టారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టారు. ధర్నాలంటే ఎర్రటి ఎండలో వచ్చారు. బైక్‌ల ర్యాలీ అంటే జేబులో డబ్బులతో పెట్రోల్ పోసుకుని వచ్చారు. తెలుగుదేశం పార్టీ మీద గుండెల నిండా అభిమానం నింపుకుని పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు ఇప్పుడు తమ పార్టీ అధికారంలో ఉందన్న ఆనందమే లేకుండా పోయింది. ఎందుకంటే పార్టీ అధికారంలోకి వచ్చాక జిల్లాలో ఆ పార్టీ కార్యకర్తలకు ఇంతవరకు సరైన న్యాయమే జరగలేదు. మే25వ తేదీన నెల్లూరులోని అనిల్‌గార్డెన్స్‌లో జరిగిన మినీమహానాడు సాక్షిగా కార్యకర్తల అసంతృప్తి బయటపడింది.**

మినీమహానాడుకు హాజరైన కార్యకర్తలలోనే కాదు, వేదికమీదున్న నాయకులలోనూ ఆ నిరాశ, నిస్తేజం, నిర్లిప్తత కనిపించింది. ఎట్లాగో మినీమహానాడుకు ముందు పార్టీకి అంకితమై పనిచేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్రలకు ఎమ్మెల్సీలు ఇవ్వబట్టి సరిపోయింది. కార్యకర్తలకు కొంతన్నా ఓదార్పు కలిగింది. లేదంటే మినీమహానాడు చాలా పేలవంగా ఉండేది. ముఖ్యంగా పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఇంతవరకు జిల్లాలో నామినేటెడ్ పదవులు ఇవ్వలేదు. ఈ పదవుల కోసం తెలుగు తమ్ముళ్లు ఏడాదికాలంగా ఎదురుచూస్తున్నారు. ఈరోజు, రేపు అనుకుంటూ గడుపుతున్నారు. కాని ఈరోజుకీ చంద్రబాబు నామినేటెడ్ పదవుల ఊసెత్తకపోవడంతో కార్యకర్తల్లో అసంతృప్తి ఇప్పుడు కాస్తున్న ఎండల మాదిరిగానే పెరుగుతోంది. నెల్లూరులో జరిగిన మినీమహానాడుకు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శిద్ధా రాఘవరావు హాజరయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కురుగొండ్ల

(మిగతా 11వ పేజీలో)



*ఆరు లక్షలు దాటిన జనాభా, రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి వున్న నెల్లూరు నగరంలో ప్రజలు, పిల్లల ఆహ్లాదం కోసం ఒక్క మంచి పార్కు కూడా లేకపోవడం సిగ్గుచేటైన విషయం. నెల్లూరు నగరంలో ఎన్ని పార్కులున్నాయి, ఎన్ని పార్కుల కోసం రిజర్వు స్థలాలు వదిలి ఉన్నారనే సమాచారం పూర్తిగా కార్పొరేషన్ వద్ద కూడా లేదు. నెల్లూరు నగరంలో పార్కులున్నాయి. పార్కుల కోసం స్థలాలు వదిలి వున్నారు. ఎవరో ఒకరు వాటిని ఆక్రమించుకుంటున్నప్పుడు మాత్రమే రిజర్వ్‌స్థలాల విషయం వెలుగులోకి వస్తుంది.*

## డివిజన్‌లను కాదు... పార్కులను దత్తత తీసుకోండి



# పాడుబడిపోతున్న పార్కులు

చింతారెడ్డిపాలెంరోడ్డు, ఆదిత్యనగర్‌లో వున్న ఏకైక చిన్నపిల్లల పార్కును కూడా దరిద్రం చేసిపెట్టారు. 2000సంవత్సరంలో దాత జె.యస్.రెడ్డి జన్మభూమి క్రింద ఈ పార్కును నిర్మించి ప్రజలకు, ముఖ్యంగా చిన్నపిలలకు కానుకగా ఇచ్చారు. ఈ పార్కు నిర్మాణంలో అప్పటి కలెక్టర్ శ్రీలక్ష్మి పాత్ర విస్మరించలేము. నగరంలో అత్యంత చెత్త(కంపోస్ట్‌యార్డ్) ప్రాంతాన్ని అత్యంత సుందరంగా మార్చింది శ్రీలక్ష్మినే. ఆమె వల్లే ఇక్కడ కొన్ని వందల కోట్ల రూపాయల వ్యాపారం జరిగింది. ప్రస్తుతం జరుగుతుంది కూడా! ఈ పార్కును ఆ తర్వాత వచ్చిన కలెక్టర్ అనంతరాము వ్యాపారవేత్తలకు లీజుకు వ్రాసిచ్చేయడంతో దీని రూపురేఖలు మారిపోయాయి. ఉన్న ఒక్క మంచి పార్కు కూడా ఇప్పుడు అధ్వాన్న స్థితికి చేరుకుంది. నగరంలో చెప్పుకోదగ్గ వాటిలో స్వతంత్ర పార్కు ఒకటి. చిన్నపార్కే అయినా కొద్దోగొప్పో బాగానే వుంది. నగరంలో ఇంకే పార్కు కూడా పార్కు తీరులో లేదు. నగరంలో నవాబుపేట, స్టోన్‌హౌస్‌పేట, బాలాజీనగర్, ఏసి.నగర్, హరనాథపురం, పొదలకూరురోడ్డు, వేదాయపాలెం, మాగుంటు లే అవుట్, రవీంద్రనగర్, అయ్యప్పగుడి, రంగనాయకులపేట, సంతపేట వంటి ప్రాంతాల్లో పాత పార్కులున్నాయి. అవి జూదరులకు, వ్యసనపరులకు ఆశ్రమాలుగా మారివున్నాయి. కొత్తగా లేఅవుట్లు వేసిన శివారు ప్రాంతాల్లోనూ పార్కుల అభివృద్ధి అంతంత మాత్రంగానే వుంది. ఈమధ్య మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు గ్రామాలను, డివిజన్‌లను దత్తత తీసుకుంటున్నారు. ఒక గ్రామంలో పూర్తిస్థాయి వసతులు కల్పించాలంటే ఒక రకంగా సాధ్యమయ్యే పని కాదు. కాని పని చేసే దిశగా ఇదొక ముందడుగని చెప్పవచ్చు. అలాగే ఆయా ప్రాంతాల్లో పార్కులను గుర్తించి వాటిని దత్తత తీసుకునే దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాల్సివుంది. గతంలో బి.లక్ష్మీకాంతం నెల్లూరు కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా వ్యవహరించినప్పుడు ఈ దిశగా చొరవచూపారు. పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక తయారుచేసారు. అయితే ఆయన బదిలీతో ఆ ప్రణాళిక ఆగిపోయింది. పార్కులు పూర్తిగా అభివృద్ధి చెందాలంటే ఒక్కొక్కరు ఒక్కో పార్కును దత్తత తీసుకోవడం ఉత్తమం.

### ఆ 5 కోట్లు

## ఏమయ్యాయి అజీజ్?

**- ఆనం వివేకా ధ్వజం**



నెల్లూరు నగరపాలక సంస్థ దోపిడీదారుల అడ్డాగా మారిందని పీసీసీ ఉపాధ్యక్షుడు ఆనం వివేకానందరెడ్డి ధ్వజమెత్తారు. కార్పొరేషన్‌లో దొంగ బిల్లులు పెట్టి కాజేసిన 5కోట్ల రూపాయలకు లెక్కలు చెప్పాలంటూ మంగళవారం నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లో 12వ డివిజన్ కార్పొరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి మౌనదీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో పాల్గొన్న వివేకా మాట్లాడుతూ ఈ దొంగ బిల్లులపై సంతకాలు చేయలేదనే నిజాయితీ అధికారిగా పేరు తెచ్చుకున్న చక్రధర్‌బాబును బలవంతంగా బదిలీ చేసారని ఆరోపించారు. మేయర్, ఆయన అనుచరులు శ్మశానాలను కూడా వదలకుండా కబ్జాలు చేస్తున్నారని, కార్పొరేషన్‌లో మేయర్ తమ్ముడి హవా ఎక్కువైందని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే అయినా అనిల్‌కుమార్‌యాదవ్ ప్రజా సమస్యలపై బాగా పోరాడుతున్నాడని, కాని ఎమ్మెల్యే అడిగినా మేయర్ వద్ద నుండి సమాధానం లేదంటూ వివేకా ఎత్తిపొడిచాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏ.సి. సుబ్బారెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, చక్రవర్తి, బర్నాబాసు, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

### పండ్లు కావవి...

## విషపు గుండ్లు



పండ్లు తింటే ఆరోగ్యమనేది నాటి మాట... పండ్లు తింటే అనారోగ్య భారిన పడటం ఖాయమనేది నేటి మాట. మనం తీసుకునే పండ్లు, ఆహార పదార్థాల్లో విషపదార్థాలు చేరుతున్నాయి. పండ్లు, కూరగాయలు తాజాగా కనపడాలని వ్యాపారులు శవాలను భద్రపరచడానికి ఉపయోగించే "ఫార్మలిన్"ను వాడుతున్నారంటే ఏమేరకు ఆహారపదార్థాలపై విషాలు చిమ్ముతున్నారో అర్థం చేసుకోవచ్చు. మరికొన్ని పండ్లలో మైనంతో కూడిన విషపదార్థం ఆక్సిటోసిన్‌ను కలుపుతున్నారు. ఈ పండ్లు తింటే చిన్నారులు డయేరియాతో పాటు ఉదరసంబంధిత వ్యాధుల భారిన పడటం ఖాయమని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. పండ్ల జ్యూస్‌లలో కలిపే ఐస్‌తో కూడా రోగాలు వచ్చే అవకాశముంది. సహజసిద్ధమైన కొబ్బరి నీళ్లు, నిమ్మరసం లాంటివి వాడటం ఉత్తమం.




# నెల్లూరు కబుర్లు

## వెంకయ్య రాక



కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి యం.వెంకయ్య నాయుడు ఈ నెల 30, 31 మరియు జూన్ 1వ తేదీలలో జిల్లాలోనే ఉండబోతున్నారు. 30, 31వ తేదీలలో నెల్లూరులో కొన్ని ముఖ్యమైన పెళ్లిళ్లు ఉండడంతో ఆయన వాటికి హాజరుకాబోతున్నారు. అలాగే 31వ తేదీ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరిగే నెల్లూరు నెక్స్ట్ రెండో విడత కార్యక్రమంలో, వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించే వికలాంగుల వైద్య శిబిరంలోనూ పాల్గొనబోతున్నారు.

## నెల్లూరుకు కమిషనర్ వస్తున్నాడహో...

- ఫలించని అజీజ్ ప్రయత్నం
- కొత్త కమిషనర్‌గా మూర్తి



రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా వున్న చక్రధర్‌బాబు బదిలీ కావడం జరిగింది. నెల్లూరు కార్పొరేషన్‌కు తొలి ఐఏఎస్ కమిషనర్ ఆయన. కాని ఇక్కడ నెలకొన్న వివాదాల మూలంగా ఆరునెలలకే ఆయన బదిలీ కావాల్సి వచ్చింది. ఆయన తర్వాత ఐఏఎస్ అధికారులెవరూ నెల్లూరు కమిషనర్‌గా వచ్చేందుకు మొగ్గుచూపలేదు. ఈ నేపథ్యంలో ఐఏఎస్ కేడర్ కాని పుణ్యమూర్తుల వీరవెంకటసత్యనారాయణమూర్తిని నెల్లూరు కమిషనర్‌గా నియమించారు. ప్రస్తుతం ఈయన కర్నూలు కమిషనర్‌గా పనిచేస్తున్నాడు. చాలా నిజాయితీగా వుంటాడనేది అక్కడనుండి అందిన రిపోర్ట్. చక్రధర్‌బాబు నిక్కచ్చిగా ఉండబట్టే ఆరు నెలలకే వెళ్లిపోయాడు. మూర్తి స్వచ్ఛమైన బ్రాహ్మణకుటుంబం నుండి వచ్చాడు. నీతిగా పనిచేయాలనుకుంటారు. అడ్డమైన ఫైళ్ల మీద సంతకాలు చేయడని పేరు. మేయర్ అజీజ్ మాత్రం ఆర్‌డి కేడర్‌లో వున్న ఆలీం బాషాను కమిషనర్‌గా తెచ్చేందుకు ప్రయత్నించాడు. కాని ఆయన ప్రయత్నాలు నెరవేరినట్లు లేవు.

## • ఐసెట్‌లో నెల్లూరు బిడ్డలకు ర్యాంకులు





ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశం కోసం మే15వ తేదీన నిర్వహించిన ఐసెట్-2015లో నెల్లూరుబిడ్డలిద్దరు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. నగరానికి చెందిన బెల్లంకొండ రాఘవేంద్ర 157మార్కులతో రాష్ట్ర స్థాయి 3వ ర్యాంకును, అలాగే రిషితాకుమారి జైన్ 155మార్కులతో రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకును సాధించారు. విజేతలకు 'లాయర్' అభినందనలు.

## అజీజ్‌కు ఆనం వెంకటరమణ వత్తాసు

నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్‌పై ఈగను కూడా వాలనీయడం లేదు ఆనం వెంకటరమణారెడ్డి. అజీజ్‌పై ప్రతిపక్ష నాయకులెవరైనా విమర్శలు చేస్తే, అజీజ్ కన్నా ముందు ఆనం వెంకటరమణారెడ్డే బాధపడిపోతున్నాడు. ఈమధ్య కమిషనర్ చక్రధర్‌బాబు బదిలీ అయిపోయాక 7.24కోట్లకు దొంగ బిల్లులు పెట్టి అందులో 5కోట్లు మేయర్ తిన్నాడని వివేకా ఆరోపించాడు. దీనిని మంగళవారం విలేకరుల సమావేశంపెట్టి ఆనం వెంకటరమణారెడ్డి ఖండించాడు. అజీజ్ కడిగిన ముత్యమని, దొంగ బిల్లులు పెట్టి డబ్బులు తినాల్సిన ఖర్మ అజీజ్‌కు లేదంటూ అజీజ్‌కు పిఏ కాని పిఏ ఆనం వెంకటరమణారెడ్డి చెప్పుకొచ్చారు.

అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు

# జంట ఎమ్మెల్సీలకు జై కొట్టారు

## రైల్వేస్టేషన్‌లో సోమిరెడ్డి, బీదకు స్వాగతం



భలేఛాన్సులే... లక్కీ ఛాన్సులే... లలలా... లలలా... లక్కీ ఛాన్సులే అన్నట్లు దీర్ఘకాలంగా నిరీక్షణ అనంతరం ఎట్టకేలకు ఒకే దఫా జిల్లాలో ఇద్దరికి ఎమ్మెల్సీ పదవులు దక్కాయి. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్రలు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారైన తర్వాత తొలి సారిగా నెల్లూరుకు వచ్చిన సందర్భంగా ప్రధాన రైల్వేస్టేషన్లో కార్యకర్తలు అపూర్వ సాగతం పలికారు.

సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం ఉదయం నెల్లూరుకు చేరుకున్న ఇరువురు నేతలకు రైల్వేస్టేషన్ నుండే ఘనస్వాగతం పలికేందుకు భారీ స్థాయిలో టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు అక్కడకు చేరుకున్నారు. రైలు దిగగానే ఇరువురి నేతలను గజమాలలు, బొకేలతో సత్కరించారు. అక్కడ నుండి నేరుగా ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌కు చేరుకుని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అక్కడి నుండి నర్తకి సెంటర్‌కు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఆశీర్వాదంతో ఎమ్మెల్సీ వచ్చిందని జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తానన్నారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ తనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన చంద్రబాబు, లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు సమిష్టిగా కృషి చేసి జిల్లాలో టిడిపి జెండాను రెప రెపలాడిస్తామన్నారు. మాజీమంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి, అనూరాధ, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, పార్టీ నగర అధ్యక్షులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జడ్.శివప్రసాద్, తిరుమల నాయుడు, కిలారి వెంకటస్వామినాయుడు, చాట్ల నరశింహారావు, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఆనం జయకుమార్‌రెడ్డి, శింగంశెట్టి రవిచంద్ర, పద్మజాయాదవ్, నూనె మల్లిఖార్జున యాదవ్ పాల్గొన్నారు.

## జడ్పీ సమావేశం

జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జూన్ 8వ తేదీ ఉదయం 10.30గంటల నుండి నెల్లూరు జడ్పీ సమావేశ మందిరంలో జరుగనుంది. అలాగే జూన్ 10వ తేదీ ఉదయం 10గంటల నుండి జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు జరుగుతాయని జడ్పీ సిఇఒ ఎం.జితేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

## హనుమంతయ్యకు డాక్టరేట్

నెల్లూరులోని వేద సంస్కృత కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న వి.హనుమంతయ్యకు తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ లభించింది. అంటరానితనం, బాలకార్మిక వ్యవస్థ, మహిళల పట్ల వివక్ష తదితర అంశాల్లో సందేశాత్మకంగా చేసిన ఆయన పరిశోధనా వ్యాసానికి డాక్టరేట్ లభించింది. హనుమంతయ్య స్వస్థలం పొదలకూరు మండలంలోని మహమ్మదాపురం గ్రామం. కాగా, ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సహచరులు అందరూ ఆయనకు అభినందనలు తెలిపారు.



## ఎంసెట్‌లో 'విశ్వసాయి' ప్రభంజనం

కాకినాడ జెఎన్‌టియులో ఇటీవల విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో నెల్లూరుకు చెందిన విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. తమ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంసెట్ పరీక్షల్లో రాష్ట్రంలోనూ, జిల్లా స్థాయిలోనూ అగ్రస్థానంలో నిలిచారని కళాశాల ఛైర్మన్ డా.ఎన్.సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ జి. కృష్ణమోహన్ ఆ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాగుంట లేఅవుట్‌లో అన్నమయ్య సర్కిల్‌లో వున్న విశ్వసాయి కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. మెడిసిన్ విభాగంలో తమ కళాశాల విద్యార్థులు డి.హర్షితారెడ్డి 48వర్యాంకు, కె.యశ్వంత్ 112వ ర్యాంకు, బి.సోమశేఖరరెడ్డి 941వ ర్యాంకు, ఎ. వెంకటేశ్వర్లు 955వ ర్యాంకు సాధించారని, అంతేకాక దాదాపు 50మంది విద్యార్థులు 3వేల లోపు ర్యాంకు సాధించి ఎంబిబిఎస్‌లో ఉచితంగా సీటు పొందేందుకు అర్హత సాధించారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా, ఇంజనీరింగ్ విభాగంలో తమ విద్యార్థులు హరిచందన 772వ ర్యాంకును, పివి బిందుభార్గవి 2149 ర్యాంకు, జి.కావ్యశ్రీ 3410 ర్యాంకు, ఎల్.శరత్‌రోహిత్ 4369 ర్యాంకు, బి.కిషోర్‌సాయి 6299 ర్యాంకు, కె.అశ్రిత 6354 ర్యాంకు సాధించారని వారు తెలిపారు. మరో 30మంది విద్యార్థులు 10వేల లోపు ర్యాంకులను సాధించారని వారు పేర్కొన్నారు. ఎంసెట్‌లో అద్భుతమైన ప్రతిభను చాటిన ఆయా విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని వారు ఈ సందర్భంగా అభినందించారు.




## పదిలో డా॥ కిషోర్స్ రత్నంకు ర్యాంకుల వెల్లువ



నెల్లూరు రిత్విక్ ఎన్‌క్లేవ్‌లోని డా॥ కిషోర్స్ రత్నం హైస్కూలు విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులతో విజయఢంకా మ్రోగించారు. 10/10 గ్రేడు సాధించిన వారు 6మంది, 9.8/10 గ్రేడును నలుగురు, 9.5/10 గ్రేడును 10మంది, 9.3/10 గ్రేడును నలుగురు సాధించగా 9.0/10 గ్రేడును 5మంది విద్యార్థులు సాధించారు. మొత్తం 9.0/10పైగా గ్రేడును 33మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో డా॥ కిషోర్స్ రత్నం జెన్‌నెక్స్ట్ స్కూల్స్ జనరల్ మేనేజర్ రామమూర్తి నాయుడు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో మరెన్నో విజయాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమారాణి, మేనేజర్స్ జితేంద్రరెడ్డి, అజయ్‌సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేత్రదానం



నెల్లూరు నగరంలోని చిన్నబజార్ నవరాల వీధి వాస్తవ్యురాలైన అంబారు సుబ్బరత్నమ్మ (72) పరమపదించగా, ఆమె కుటుంబసభ్యుల కోరిక మేరకు ఆమె నేత్రాలను దానం చేశారు. అర్బన్ ఆర్య వైశ్య సంఘం సమక్షంలో, ఆమె నేత్రాలను డాక్టర్ పిఎల్ రావు ఆధ్వర్యంలో ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఎండిబి ప్రసాద్ నేత్రదాత నుంచి నేత్రాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో యడ్లపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పైరవీలు లేకుండానే... బదిలీలు

## - ఇన్‌ఛార్జి మంత్రి శిద్దా రాఘవరావు



జిల్లాలో వివిధ శాఖల్లో జరిగే బదిలీలు నిష్పక్షపాతంగా జరగాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ అక్రమాలు జరగకూడదని, అవకతవకలు జరిగితే సహించేది లేదని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శిద్ధా రాఘవరావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన నెల్లూరులోని పినాకిని అతిథిగృహంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమై బదిలీల ప్రక్రియను పరిశీలించారు. బదిలీల విషయంలో పైరవీలకు స్వస్తి పలకాలన్నారు. బదిలీల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కచ్చితంగా వున్నారని, ఇప్పటికే ఉత్తర్వులు వచ్చిన రోడ్లు భవనాల శాఖలో ఈ నెలాఖరులోగా బదిలీలు పూర్తిచేయాలని ఆయన అన్నారు. ఐదేళ్ళకాలం పూర్తిచేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రస్తుతం వున్న స్థానంలో వుంచరాదన్నారు. నిబంధనలకు అనుగుణంగా, నిష్పక్షపాతంగా బదిలీలు జరగాలని ఆయన ఆదేశించారు. రవాణా శాఖకు సంబంధించి బదిలీల ఉత్తర్వులు రెండురోజుల్లోనే వస్తాయని, ఆ ఉత్తర్వులు అందిన వెంటనే ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఉపరవాణా కమిషనర్ ఎన్. శివరామ్ ప్రసాద్ అన్నారు. ఆర్టీసి నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఆర్ఎం కె. చంద్రశేఖర్, రోడ్లు భవనాల శాఖ ఎస్ఇ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు తప్పకుండా పాటించాలి

## - పోలీసులకు ఎస్పీ ఆదేశం



ఒకరికి చెప్పే ముందు, మనమే ముందుగా పాటించి చూపాలి అన్నట్లుగా జిల్లా ఎస్పీ గజరావు భూపాల్ ఒక మంచి పనికి శ్రీకారం చుట్టారు. హెల్మెట్ పెట్టుకోండి అని ప్రజలకు చెప్పేముందు పోలీసులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలని, అప్పుడే చెప్పేదానికి చేసే పనికి పొంతన కుదురుతుందని ఆయన అన్నారు. ప్రతి పోలీసూ తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తే ప్రజలకు కూడా మంచి అవగాహన కలుగుతుందన్నారు. ఈ నెల 23న ఆయన జిల్లా పోలీసులతో సమావేశమై, జూలై 1వ తేదీ నుంచి హెల్మెట్ తప్పనిసరి అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ప్రతి వాహన చోదకుడు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాలన్నారు. జరిమానాలు వేయడంకంటే, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడడమే ధ్యేయంగా పోలీసులు పనిచేయాలని జిల్లా ఎస్పీ హితవు పలికారు. చోరీల నివారణకు రాత్రింబవళ్ళు గస్తీ ముమ్మరం చేయాలని, అంతర్‌రాష్ట్ర ముఠాల సంచారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రెడ్డి గంగాధరరావుతో పాటు డిఎస్పీలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# మున్సిపల్ మెరిట్స్‌కు అనిల్ అభినందన


పదో తరగతి ఫలితాల్లో 9.8పాయింట్లు సాధించిన నెల్లూరు ఏసి నగర్‌లోని మల్లెల సంజీవయ్య హైస్కూల్ విద్యార్థిని డివిఎన్ నవ్యభాను, 9.7పాయింట్లు సాధించిన ఎస్. శ్రీప్రియలను ఎమ్మెల్యే పి. అనిల్‌కుమార్‌యాదవ్ మంగళవారం తన కార్యాలయంలో అభినందించారు. అలాగే నవ్యభానుకు 25వేల రూపాయలు, శ్రీప్రియకు 5వేల రూపాయలు నగదు బహుమతి అందించారు. నెల్లూరు మున్సిపల్ హైస్కూల్‌లో చదివిన నవ్యభాను 9.8పాయింట్లతో రాష్ట్రంలోనే అన్ని మున్సిపల్ హైస్కూల్లలో ప్రథమ స్థానంలో నిలవడం సంతోషంగా ఉందన్నారు. మున్సిపల్ స్కూల్ చదువులను చిన్నచూపు చూస్తున్న వారి అభిప్రాయం తప్పని ఈ విద్యార్థినులు నిరూపించారని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ స్కూల్‌లో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులను నగదు బహుమతితో సత్కరించడం ద్వారా మురికి కొట్టుకుపోతున్న మున్సిపల్ చదువులను పునరుజ్జీవం చేసే దిశగా ఓ చిరుప్రయత్నం చేసిన అనిల్‌కు అభినందనలు.

# నిరుపేదకు సరస్వతీ కటాక్షం


## - టెన్త్‌లో 10కి 10 పాయింట్లు సాధించిన త్రిమూర్తి



అన్ని వసతులూ, హంగు ఆర్భాటాలు వున్నా చదువు అబ్బని వారు ఎందరో వున్నారు. కానీ, ఆ బాలుడు నిరుపేద అయితేనేం?.. కృషీ, పట్టుదలతో సరస్వతీ కటాక్షాన్ని సాధించుకున్నాడు. టెన్త్‌లో 10కి 10 గ్రేడ్ పాయింట్లు సాధించి, అందరి ప్రశంసలూ అందుకుంటున్నాడు. తడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి అయిన కెఎన్ త్రిమూర్తి, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్‌లో 10 పాయింట్లు సాధించిన ఇద్దరిలో ఒకరు కావడం గర్వకారణం. ఓ చిన్న తాటాకుల పూరిల్లులో వుండే త్రిమూర్తి తల్లిదండ్రులు.. రోజువారీ కూలిచేసుకుని బతికే నిరుపేదలైనప్పటికీ.. ఆ బాధలన్నిటినీ అధిగమించి త్రిమూర్తి పదిలో పదిపాయింట్లూ సాధించి అందరిచే శెభాష్ అన్పించుకుంటున్నాడు.

# కళ్యాణ వైభవం...!



సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాళమ్మ దేవస్థానం ఛైర్మన్ యిసనాక హర్షవర్ధన్‌రెడ్డి తమ్ముడు యిసనాక రాజవర్ధనరెడ్డి - జ్యోతిల కుమార్తె **ప్రియాంక - ఉదయభాస్కర్**ల పరిణయం ఈ నెల 20వ తేదీ సూళ్లూరుపేటలోని టివిఆర్ఆర్ కల్యాణ మండపంలో జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభదీవెనలు.



సూళ్లూరుపేటకు చెందిన దివంగత పాత్రికేయులు ఆర్.యం.యస్.ప్రకాష్‌బాబు - శ్రీ.శే. స్వరాజ్యలక్ష్మిల కుమారుడు **ముని సాయిరాం - శిరీష** (నెల్లూరు వాస్తవ్యులు కాకు రామయ్య - శాంతమ్మల కుమార్తె)ల పెళ్ళి ఈ నెల 20వ తేదీ నెల్లూరు శ్రీ సోమిశెట్టి కళ్యాణ మండపంలో జరిగింది. కొత్త దంపతులకు 'లాయర్' అభినందనలు.



యండ్రపల్లి శ్రీనివాసులరెడ్డి - విజయలక్ష్మిల కుమారుడు **ప్రదీప్‌రెడ్డి - శ్రావణి** (శ్రీకాళహస్తి వాస్తవ్యులు పుట్టంరెడ్డి మధుసూధనరెడ్డి - బుజ్జమ్మల కుమార్తె)ల వివాహం ఏప్రిల్ 3వ తేదీ తిరుమలలోను, రిసెప్షన్ ఈ నెల 24వ తేదీ నెల్లూరు రాఘవ కల్యాణ మండపంలో జరిగింది. కొత్తజంటకు 'లాయర్' శుభాశీస్సులు.

# మహిళలు స్వయంశక్తితో అభివృద్ధి చెందాలి

**- పొనకా దేవసేన**



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన, ప్రక్కన మున్సిపల్ కమిషనర్ ప్రమీల, వైస్‌ఛైర్మన్ శీలం కిరణ్‌కుమార్

మహిళలు క్రమం తప్పకుండా పొదుపు పాటించి స్వయంశక్తితో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆర్థికాభివృద్ధికి ముందుకు సాగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన అన్నారు. గూడూరు పట్టణంలోని షాదిమంజిల్‌లో 23వ తేదీ పట్టణంలోని పొదుపుసంఘాల సభ్యులతో సమీక్షా సమావేశాన్ని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు పెట్టుబడి నిధితో ఆర్థిక పరిపుష్టిని సాధించాలని కోరారు. డ్వాక్రా రుణమాఫీతో మహిళలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ కిరణ్‌కుమార్, కమిషనర్ ప్రమీల, పొదుపుసభ్యులు పాల్గొన్నారు.

## గూడూరు డివిజన్ వార్తలు

# పేర్లు మార్చడమే ప్రభుత్వం పని!



మాట్లాడుతున్న సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి

గూడూరులోని పివిఆర్ కల్యాణ మండపంలో 25వ తేదీ స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ వైకాపా కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులు రాష్ట్ర ప్రజలకన్నా తెలుగుదేశంపార్టీ నాయకులకు ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయన్నారు. కడప జిల్లాకు వైయస్సార్ పేరు మార్చే ప్రయత్నం, రాష్ట్రంలోని వైయస్సార్ విగ్రహాలు తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. ఇలా చేస్తే తాము ఉద్యమిస్తామన్నారు. ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా తాను అందరితో కలసి పనిచేస్తున్నానన్నారు. ఇటీవల జిల్లాలో రాజకీయం మారిందని, ఇకనుంచి వెంటాడుతారని, అయినా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. సమస్యల పరిష్కారానికి అందరిని కలుస్తానని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ శిరీషా, సిఇసి సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, నాయకులు నాగులు, వాటంబేడు శివకుమార్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ఛైర్మన్ శ్రీకంఠి రామ్మోహన్



ఈవో తాతా శ్రీనివాసరావు

గూడూరు రాజావీధిలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ 17వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 27న ప్రారంభమయ్యాయని ఆలయ ఈవో తాతా శ్రీనివాసరావు, ఆలయ ఛైర్మన్ శ్రీకంఠి రామ్మోహన్‌రావులు తెలిపారు. ఇటీవల దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ బ్రహ్మోత్సవాలు జూన్ 6వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 27న ధ్వజారోహణ, 28న శేషవాహనం జరుగగా, 29న హంస వాహనం, 30న సింహవాహనం, 31న హనుమంత సేవ జరుగుతాయన్నారు. జూన్ 1న గరుడసేవ, 2న గజవాహనం, 3న చోరసంవాదం, 4న ఉదయం లక్ష్మి సంవాదం, రాత్రి చంద్రప్రభ వాహనం, 5న ఉదయం వసంతోత్సవం, రాత్రి ధ్వజావరోహణం, 6న ఉదయం లక్ష్మీతులసి పూజ, శ్రీపుష్పయాగోత్సవం, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి ద్వాదశారాధనం, ఏకాంత సేవ నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు వచాస్పతి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు క్రీడలతో బంగారు భవిష్యత్తు




సమావేశంలో మాట్లాడుతున్న శాప్ డైరెక్టర్ రవీంద్రబాబు

యువతకు క్రీడలతో బంగారు భవిష్యత్తు ఉందని శాప్ డైరెక్టర్ రవీంద్రబాబు తెలిపారు. గూడూరు సమీపంలోని శారదానగర్ లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో 23వ తేదీ బాలికల రాష్ట్రస్థాయి సమ్మర్ కోచింగ్ క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, తెలివి తేటలు, మేధోసంపత్తి పెరుగుతాయని, క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. శాప్ ఆధ్వర్యాన జరిగే కోచింగ్ క్యాంపు వచ్చేనెల 7వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. క్యాంపు కోచింగ్‌కు రాష్ట్రంలోని 13జిల్లాల నుంచి క్రీడాకారిణులు శిక్షణ పొందేందుకు వచ్చారు. తొలుత కబడ్డీ, ఖోఖో క్రీడల్లో క్రీడాకారులు తెలుసుకోవాల్సిన మెలకువలు, నైపుణ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట మనోహర్, డిఎస్‌డివో యతిరాజ్, పిడి రాజు, జానకిరామిరెడ్డి, కె.మునిగిరీష్, కోచ్ షఫీ, శ్యామల, పాఠశాల కరస్పాండెంట్ కె.సుబ్రహ్మణ్యారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే జీవితాల్లో సంపూర్ణ మార్పు



సమావేశంలో మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

చదువుతోనే జీవితాల్లో సంపూర్ణ మార్పు ఉంటుందని, ప్రతిఒక్కరూ దీన్ని గుర్తెరిగి కష్టపడి ఉన్నత చదువులు పూర్తి చేయాలని మహ్మదీయన్ వెల్ఫేర్ నెట్‌వర్క్ అధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్ తెలిపారు. పట్టణంలోని షాది మంజిల్‌లో ఆదివారం ఇంజనీరింగ్ కెరీర్ గైడ్‌లైన్స్‌పై విద్యా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ కళాశాల ప్రతినిధులు సయ్యద్ మసూద్, ఈశ్వర్‌రెడ్డి, ఖాదర్‌బాషాలు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి చదువుకోవాలన్న ఆశయం బలంగా ఉంటుందని, దీనికి సరైన మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. పది, ఇంటర్ తర్వాత యువతీ యువకులు ఏఏ రంగాల్లో స్థిరపడాలని భావిస్తారో దాన్ని బట్టి చదవాలన్నారు. వైద్య, ఇంజనీరింగ్ రంగాలు, అందుకు చదవాల్సిన చదువులు, కౌన్సిల్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఇస్మాయిల్, రావూఫ్, మహబూబ్‌బాషా, రఫీ, అనీస్, రహంతుల్లా, జిలాని తదితరులు పాల్గొన్నారు.

# బాబు పాలన సూపర్బ్

శ్రీను గల్పిక

కేసీఆర్ ఏలుబడిలో వున్న హైదరాబాద్‌లో ఆంధ్రా సీఎం హైటెక్ రత్న చంద్రబాబు నివాసం. అప్పుడే తెల్లారి టైం 6గంటలయ్యింది. సూర్యభగవానుడు అప్పటికే ఉగ్రరూపం దాల్చి ఉన్నాడు. చంద్రబాబు రెండు కోట్లు ఖర్చు పెట్టి జగ్గీవాసుదేవ్ దగ్గర నేర్చుకున్న యోగాసనాలను ఓ అరగంటపాటు వేసి అప్పుడే హాల్‌లోకి వచ్చాడు. టీపాయ్ మీద వున్న 'ఆనాడు', 'తెలుగుజ్యోతి' దినపత్రికలను చేతిలోకి తీసుకున్నాడు. చంద్రబాబు ఏడాదిపాలనపై ఆ రెండు పత్రికలు రిపోర్ట్స్ ఇచ్చి వున్నాయి. 'ఆనాడు' పత్రిక అయితే చంద్రబాబు ఏడాది పాలనకు 10/10 గ్రేడ్ ఇవ్వడమే కాక, ప్రపంచంలోనే నెంబర్ వన్ పరిపాలకుడుగా చంద్రబాబుకు ర్యాంకు కేటాయించారు. ఇక ప్రజల అభిప్రాయం ప్రకారం చంద్రబాబు పాలనను నూటికి 98మంది సూపర్ అంటే ఒక్క శాతం మంది మాత్రం బాగుందన్నారు. ఒక్క శాతం మంది మాత్రమే చెత్తగా ఉందని చెప్పారని, ఆ ఒక్క శాతం మంది కూడా వైకాపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నాయకులై వుంటారని ఆ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. ఇక 'తెలుగుజ్యోతి' రిపోర్టు చూస్తే... చంద్రబాబును చిరంజీవిగా చేసి ఈ ఆంధ్రప్రదేశ్‌కు ఆయనను శాశ్వత సీఎంను చేస్తే తమ తర్వాత తరాలు వారు కూడా సుఖంగా జీవిస్తారని ప్రజలు భగవంతుడిని కోరుకుంటున్నట్లు వ్రాసారు. అంతేగాదు ఆ రిపోర్ట్‌లో చంద్రబాబు పాలనాతీరు చూసి నితీష్‌కుమార్, నవీన్‌పట్నాయక్, శివరాజ్‌సింగ్ చౌహాన్ వంటి ఉత్తమ ముఖ్యమంత్రులే కాక ప్రధాని నరేంద్రమోడీ, అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, బ్రిటన్ ప్రధాని డేవిడ్ కెమెరూన్‌లు కూడా అసూయచెందుతున్నట్లు వ్రాసారు. ఆ రెండు రిపోర్టులు చదివాక చంద్రబాబు ఛాతి ఆనందంతో ఆరంగుళాలు పెరిగింది. ఈ రెండు పేపర్లకు కరెక్ట్ న్యూస్ వస్తుం టుంది... నా విజయరహస్యాలను వీళ్లు ఇట్టే పసిగట్టేస్తారని మనసులో అనుకున్నాడు. అంతలో భువనేశ్వరీదేవి లోపల నుండి... ఏమండీ టిఫిన్ రెడీ, తిందురు రండి అని పిలిచింది. చంద్రబాబు దానికి... నాకు ఆకలిగా లేదు, ఈ రెండు పేపర్లు చదవడంతోనే నాకు కడుపు నిండిపోయింది. ఇంకేం వద్దు అని అన్నాడు. అంతలో నెల్లూరుజిల్లా నుండి వెళ్లిన తెలుగుదేశం కార్యకర్తలు ఆయనకు పెద్దపూలమాల వేసి కృతజ్ఞతలు చెప్పారు. ఇప్పుడు ఇదంతా ఎందుకని చంద్రబాబు అడిగాడు. మా జిల్లాలో సోమిరెడ్డి, బీద రవిచంద్రలు ఇద్దరికీ ఎమ్మెల్సీ ఇచ్చారు. నిఖార్సయిన పార్టీ కార్యకర్తలకు కూడా న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించారు. మొన్నటివరకు మాకు ఆ నమ్మకం లేదు. ఇప్పుడు ఆ నమ్మకం కుదిరింది అని చెప్పి వెళ్లిపోయారు.

తన ఏడాదిపాలనపై పత్రికల్లో వచ్చిన రిపోర్ట్ వాస్తవమో కాదో తెలుసుకోవాలనుకున్నాడు చంద్రబాబు. అప్పుడే అక్కడకు వచ్చిన దేవినేని ఉమామహేశ్వరరావు, పత్తిపాటి పుల్లారావు, పి.నారాయణలతో... నా పరిపాలన గురించి ప్రజలు ఏమనుకుం టున్నారో తెలుసుకోవడం ప్రభువుగా నా కర్తవ్యం. మనం ఈ గెటప్పుల్లో వెళితే జనం గుర్తు పట్టి నిజాలు చెప్పరు. అందుకని రైతు వేషాలేసుకుని విజయవాడ, గుంటూరులలో పర్యటించి ప్రజల అభిప్రాయం కనుక్కుందామన్నాడు. మంత్రులు ఓకేననడంతో అప్పటికప్పుడు 'ఖాదీబండార్'కెళ్లి పంచెలు, చొక్కాలు, టవళ్లు కొనుక్కుని రైతు గెటప్‌లు వేసుకున్నారు. వెంటనే బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుని స్పెషల్ ఫ్లైట్‌లో గన్నవరం ఎయిర్‌పోర్టులో దిగారు. అక్కడనుండి కొంతదూరం కాలిబాట పట్టారు. రోడ్డు పక్కనే పొలంలో వున్న ఓ రైతును దేవినేని పిలిచి... పెద్దాయన... చంద్రబాబు పాలన గురించి మీరేమనుకుంటున్నారు అని అడిగాడు. ఆ రైతు నలుగురి వంక ఎగాదిగా చూసాడు. ఏదో గ్రహించిన వాడిలాగా... ఆయన పరిపాలనకేమి సార్... సూపర్. అప్పు డెప్పుడో రాముడి పాలన గురించి విన్నాం, కాని ఈరోజు చంద్రబాబు పాలన చూస్తుంటే, రాముడి పాలన ఇంతకంటే గొప్పగా ఉండేదా? అనిపిస్తుంది. ఆయన వచ్చాడు... అప్పులన్నీ తీరిపోయాయి, సకాలంలో ఎండలు కాస్తున్నాయి... అయ్యో, క్షమించండి నోరు జారాను, సకాలంలో వర్షాలు పడుతున్నాయి, పంటలు పండుతు న్నాయి, ఆయన చల్లని పాలనలో మేం చల్లగా వున్నామని చెప్పాడు. ఆ మాటలతో ఎర్రటి ఎండలో చంద్రబాబుకు చల్లటి లస్సీ తాగించినట్లయ్యింది. ఆ తర్వాత విజయవాడ శివార్లలోని ఓ కాలనీలోకి వెళ్లారు. అక్కడ ఓ మహిళను... అక్కా, మన చంద్రన్న పాలన ఎలా వుందక్కా అని పత్తిపాటి అడిగాడు. ఆ మహిళ కూడా నలుగురి వంక చూసి... పదిక్షణాల తర్వాత... ఆయన పాలనకేమయ్యా, మనసున్న మారాజు, మా డ్వాక్రా మహిళల ఋణాలన్నీ మాఫీ చేసాడు. వస్తువుల ధరలన్నీ తగ్గించాడు, ఏ ఛార్జీలు పెంచలేదు. ఆయన చల్లగా ఉండాలయ్యా అని దీవించింది. చంద్రబాబుకు ఆనందంతో కళ్లల్లో నీళ్లు తిరిగాయి. నలుగురూ అక్కడ నుండి కొంత దూరం వెళ్లారు. ఆకలిగా వుండడంతో రోడ్డుపక్కన హోటల్ వద్ద ఆగారు. అక్కడ వంటలు వండుతున్న తీరు చూసి ఈ నలుగురూ ఆశ్చర్యపోయారు. అన్నం పాత్రను ఎండలో పెట్టి ఉడికిస్తున్నారు. బాణలిలో నూనెలో వడలు వేస్తు న్నారు. కాని ఆ బాణలి పొయ్యి మీద లేదు, ఎండలో వుంది. చికెన్ తందూరీని కూడా ఎండలోనే ఫ్రై చేస్తున్నారు. నారాయణ వుండి ఆ హోటల్ ఓనర్‌తో... చంద్రబాబు సీఎం అయ్యాక మీ జీవితంలో ఏమన్నా మార్పు వచ్చిందా? అని అడిగాడు. దానికతను... బాగా వచ్చిందయ్యా, ఆయన పుణ్యమా అని మాకు గ్యాస్ ఖర్చు మిగిలింది. ఆయన పాలనలో ఎండలు బాగా కాస్తాయి. గ్యాస్‌స్టౌలతో పని వుండదు, మా వ్యాపారం బాగుంటుందని చెప్పాడు. చంద్రబాబు ఇంకొంచెం ఆనందపడ్డాడు. అక్కడ నుండి నలుగురూ అమరావతికి వెళ్లారు. అక్కడ ఓ రైతు కళ్లకు అద్దాలు పెట్టుకుని అరుగుమీద కూర్చుని వున్నాడు. పత్తిపాటి పుల్లారావు అతనితో... పెద్దాయన మన సీఎం చంద్రబాబు పరిపాలనపై మీకు ఏమనిపిస్తుందని అడిగాడు. చంద్రబాబు మాట వినగానే అతను కోపంతో... ఇదేమన్నా పరిపాలన లాగుందా... రాజధాని పేరుతో ప్రైవేట్ కంపెనీ నడుపుతున్నట్లుగా వుంది, ఋణమాఫీ అన్నారు, అదీ లేదు, రాజధాని పేరుతో మా భూములు లాక్కున్నారు. మా పొట్ట కొట్టారు. ఆ చంద్రబాబు కనిపిస్తేనా... అంటూ అతను ఆవేశంతో వూగిపోయాడు. పత్తిపాటి పుల్లారావు అతనిని కంట్రోల్ చేస్తూ... పెద్దాయన, ఈ కళ్లద్దాలు బాగున్నాయి, ఎక్కడకొన్నావు అని టాపిక్ మార్చడానికి అడిగాడు. దానికి ఆ పెద్దాయన... ఇవి కొన్నవి కావు, నిన్ననే రెండు కళ్లల్లో శుక్లాలు ఉంటే ఆపరేషన్ చేయించుకున్నాను, వాళ్లే ఈ అద్దాలు ఇచ్చారు... నాలుగురోజుల దాకా రెండుకళ్లు కని పించవన్నాడు. పత్తిపాటి పుల్లారావు చంద్రబాబు వైపు చూసాడు. విషయం అర్థమై... సార్, మీరు రైతుగెటప్ వేసారే గాని, ఆ గడ్డం షేవ్ చేసుకోలేదు. మీ టైప్ గడ్డం మన రాష్ట్రంలో ఇంకెవరికీ లేదు, కాబట్టి మీరు మారు వేషంలో వచ్చినా ఇంతకుముందు మనం అడిగినవాళ్లు మీ గడ్డాన్ని చూసి మీరే చంద్రబాబు అని గుర్తుపట్టారు. కాబట్టి తమ మనసుల్లో వున్న నిజాలు చెబితే మనం ఎక్కడ వేదిస్తామోనని అబద్దాలు చెప్పారు. కాని ఇతనికి ప్రస్తుతానికి కళ్లు కనిపించకపోవ డంతో వచ్చింది మనం అని తెలియక మనసులో వున్న నిజాలన్నీ కక్కే సాడు... దీనినే ఒరిజినల్ రిపోర్ట్ అనుకోవాలి... మనకు ఈ వేషాలు సెట్ కాలేదు, పోదాం పదండంటూ హైదరాబాద్‌కు తిరుగుపయనమయ్యారు.

## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయగలరు. కొంత బాకీలు పరిష్కారం కావడం, కోర్టు వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. అప్రయత్నంగా కొన్ని ఆర్థిక, ఉద్యోగావకాశాలు కలిసిరావచ్చు, కాబట్టి సద్వినియోగం చేసుకొనడం మంచిది. వృత్తి వ్యాపారాలందు రాబడి పెరుగుతుంది. ఆస్థి వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వ హిస్తారు. స్థిరాస్తుల లావాదేవీలు జరుగుతాయి.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

శుభకార్యాలలో పాల్గొనడం, దూర ప్రయాణాలుం టాయి. వ్యక్తులను గమనించి ఆర్థిక సహాయం, మాట సహాయం చేయండి. వ్యాపార రంగం వారికి ఆదాయం అభివృద్ధి ఉండినా తగిన ఖర్చులు కూడా పెరుగుతాయి. ఆర్థిక వ్యవహారాలలో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకొనండి. ఉద్యోగుల విధి నిర్వహణ ప్రశాంతంగానే సాగిపోతుంది. వాహనాలు నడిపేవారు జాగ్రత్తపడవలెను.

## మిధునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ధ్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

స్థిరాస్తుల క్రయవిక్రయాలలో లోతుగా ఆలోచించడం మంచిది. ఉద్యోగులకు అనుకూలత బాగుంటుంది. కుటుంబంలో చిన్నచిన్న మాట పట్టింపులుంటాయి. వ్యాపారవృద్ధికి క్రొత్త ప్రయత్నాలు జరుపుతారు. వృత్తి వ్యాపారాలలో రాబడి స్వల్పంగా పెరుగుతుంది. బిడ్డల వల్ల ఖర్చులు పెరుగుతాయి. అనుకున్న పనులను సమ యానుకూలంగా పరిష్కరించుకొనే ప్రయత్నాలు చేస్తారు.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. ఆరోగ్యం కూడా సరిగా సహకరించదు. క్రొత్త ఉద్యో గావకాశాలు లభించడం, ఉద్యోగ బాధ్యతలపై దృష్టి పెట్టడం జరుగుతుంది. ఆర్థిక ఇబ్బందులుంటాయి. అవసరాలకు డబ్బు విషయంలో జాగ్రత్తపడాలి. వ్యాపార వృద్ధి అవకాశాలు చేజారిపోవచ్చును. ఆదాయం ఖర్చులు సరిపోతుంటాయి. పిల్లల విద్యావివాహ సమస్యలుంటాయి.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

వ్యాపకాలు పెరిగి టెన్షన్ కలుగుతుంటుంది. ఉద్యో గులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. నిరు ద్యోగులకు అవకాశాలు దొరకగలవు. ఆరోగ్యం కొంత సమస్యనిస్తుంది. వృత్తి పరంగా ప్రఖ్యాతి, వ్యాపార రంగ అభివృద్ధి ఉండి ఆదాయం పెరుగుతుంది. అనుకున్న పనులు ఏదో విధంగా పూర్తి చేస్తారు. శుభకార్యాలు నిర్ణయం కావడం, పెట్టుబడుల మీద లాభాలుంటాయి.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ఉద్యోగ ప్రయత్నాలలో అవకాశాలు ఆశించిన విధంగా ఉండవు. మెకానికల్ ట్రాన్స్‌పోర్టు, గృహ నిర్మాణ వస్తు వ్యాపారులకు కొంత మేలుగా ఉంటుంది. అనుకున్న పనులన్ని మెలిబడుతూ సాగుతాయి. ముఖ్య విషయా లలో సరైన నిర్ణయం తీసుకోలేని స్థితి ఉంటుంది. కుటుంబ అవసరాలకు ఖర్చులు పెరుగుతాయి. వృత్తి వ్యాపార వర్గాలకు ఆదాయం ఉంటుంది.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 29.05.2015 నుండి
తేది. 04.06.2015 వరకు

ఈ వారం మీనంలో కేతువు, వృషభంలో రవి కుజ బుధులు, కర్కాటకంలో గురు శుక్రులు, కన్యలో రాహువు, వృశ్చికంలో శని, కన్య తుల వృశ్చిక ధనుస్సు రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

**పంచాంగము:**
తేది. 29 శుక్రవారము కర్తరి సమాప్తము.

**ముహూర్తములు**

తేది 31 ఆదివారము ఉదయము గంట 8.17 నుండి గంట 10.27 వరకు కర్కాటక లగ్నమున అక్షరాభ్యాస, వ్యాపార ఉపనయన వివాహములు.

**జ్యేష్ఠ మాస శుక్లపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 29 | శుక్ర | ఏకాదశి | సా॥ గం.5.42వ॥ |
| తేది. 30 | శని | ద్వాదశి | రా॥ గం.7.18వ॥ |
| తేది. 31 | ఆది | త్రయోదశి | రా॥గం.8.27వ॥ |
| తేది. 01 | సోమ | చతుర్దశి | రా॥గం.9.11వ॥ |
| తేది. 02 | మంగళ | పూర్ణిమ | రా॥గం.9.21వ॥ |

**జ్యేష్ఠ మాస కృష్ణపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 03 | బుధ | పాడ్యమి | రా॥గం.9.04వ॥ |
| తేది. 04 | గురు | విదియ | రా॥గం.8.15వ॥ |

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

ఆర్థికపరమైన అగ్రిమెంట్లు, కొనుగోలుల విష యంలో జాగ్రత్త అవసరం. కుటుంబసభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. పెట్టుబడులు, షేర్ల విషయంలో ఇబ్బంది పడతారు. భాగస్వామిక వ్యాపారాలు, సొంత వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. ఆదాయం బాగుంటుంది. కుటుంబ ఖర్చులు, విలాస వస్తువుల ఖర్చులు అదనంగా ఉంటాయి. అనవసర విషయాలలో తలదూర్చవద్దు.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ముఖ్య బంధువులతో విభేదాలు, బంధువర్గంలో అనా రోగ్య బాధలుంటాయి. నిర్ణయాలు తీసికొనలేక టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. ఖర్చులు అదనంగా పైనబడటం, ఆర్థిక ఇబ్బందులుండటం వల్ల బాగా నలుగుతాయి. ఆదాయ వ్యయాలు సరిపోతుంటాయి. వృత్తి వ్యాపారా లలో అవకాశాలు చేజారిపోవచ్చును. ఉద్యోగ ప్రయ త్నాలు ఫలించేందుకు మరికొంత సమయం పడుతుంది.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

శుభకార్య నిర్ణయాలు జరగడం, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. షేర్లు పెట్టుబడులపై నష్టాలు, వ్యవసాయదారులకు ఇబ్బందులు ఉంటాయి. వ్యాపార విస్తరణలు, లీజులు, ఏజెన్సీలు, క్రొత్త పెట్టుబడులు అనుకూలిస్తాయి. వృత్తి వ్యాపారాలలో అవకాశాలు, ఆదాయం బాగుంటుంది. వారాంతంలో అనుకోని ఖర్చు పైనబడవచ్చును. క్రొత్త పరిచయాలు ఉంటాయి.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆత్మీయులకు వస్తువులు కానుకలు అందిస్తారు. వస్తు వాహన రిపేర్లుండవచ్చును. కోర్టు వ్యవహారాలు వాయిదా పడగలవు. శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్థి వ్యవహారాలు, వ్యాపార సమస్యలు పరిష్కారం కాగలవు. ఆశించిన రీతిలో వ్యాపారాలలో ఆదాయముండదు. వృత్తి పరంగా గుర్తింపు బాగుంటుంది. బంధువర్గంతో సమస్యలు కలుగవచ్చును.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

ఉద్యోగులకు అధికారుల సహకారం బాగుంటుంది. వ్యాపారవర్గాలకు ఆదాయం పెరుగుతుంది. అనుకున్న పనులు నిదానంగా సాగి టెన్షన్ కలిగిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు, కుటుంబ వ్యవహారాలు పరిష్కారానికి రాగలవు. క్రొత్త కాంట్రాక్టు, క్రొత్త వ్యాపారాలకు అనుమతులు పెట్టుబడులు దొరుకుతాయి. మీ సలహాలు అందరి ఆమోదం పొంది పాటిస్తారు. వృత్తి పరంగా మంచి అవకాశాలు అభివృద్ధి ఉంటుంది.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి


ప్రముఖులతో సంప్రదింపులు, భాగస్వామ్య వ్యవహా రాలు ఫలించగలవు. స్థిరాస్తుల లావాదేవీలు జరపడం వస్తు సౌకర్యాలు ఏర్పరచుకొనడం జరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో సామర్థ్యము, లాభాలుంటాయి. ఒక ముఖ్య వ్యవహారము అనుకూలం కాగలదు. చెల్లింపులను సకాలంలో జరుపుతారు. ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత బాగుంటుంది.



# కావలి కబుర్లు

## ప్రజాసేవ చేయండి... సహకారం అందిస్తా!

**- బీద మస్తాన్‌రావు**



ప్రజాసేవ చేయండి.. నావంతు సహాయసహకారాలు అందిస్తానని మాజీ శాసన సభ్యులు, రాజధాని నిర్మాణ కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు అన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జడ్పీ హైస్కూల్ ఆవరణలో నెల్లూరు మోడ్రన్ కంటి వైద్య నిపుణులు డా॥ పి.ఎల్.రావు సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పేదప్రజలకు సేవ చేయాలనుకోవడం దైవకార్యంతో సమానమని, ఇలాంటి సేవా దృక్పథం కలిగినవారికి ఎల్లవేళలా తన సహాయసహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీదను విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పి.అలేఖ్య, వైస్‌ఛైర్మెన్ జి.భరత్ కుమార్, తహశీల్దార్ కె.సాంబశివరావు, వైసిపి ఫ్లోర్‌లీడర్ కనుమర్లపూడి వెంకట నారాయణ, బిసి వెల్ఫేర్ డి.అంకయ్య, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తిరివీధి ప్రసాద్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు శివరామయ్య ఆచారి, కోశాధికారి సుబ్రహ్మణ్యం ఆచారి, కావలి పట్టణ అధ్యక్షులు టి.బ్రహ్మానంద ఆచారి, ప్రధాన కార్యదర్శి సుబ్బనాచారి, గౌరవ అధ్యక్షులు వెంకట శివకుమార్, శ్రీనివాసాచారి, దుర్గాచారిలు పాల్గొన్నారు.

## టిఎస్ఎన్‌వి నాయకుల హర్షం



బీద రవిచంద్రకు ఎమ్మెల్సీ ఇవ్వడంపై జిల్లా టిఎస్ఎన్‌వి నాయకులు గంజాం రాఘవేంద్ర హర్షం వ్యక్తం చేశారు. తెలుగు సాంకేతిక నిపుణుల విభాగం ఆధ్వర్యంలో బీద రవి చంద్రను కలశారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా టిఎస్ఎన్‌వి ఆధ్వర్యంలో నాయకులు కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండలరావు, మహేంద్ర, నవీన్, సురేంద్ర, వెంగళ్‌రావు, ఐటి నిపుణులు పాల్గొన్నారు.



నెల్లూరులో జరిగిన మినీమహానాడులో ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలను సత్కరిస్తున్న కావలి పట్టణ తెదేపా అధ్యక్షులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అమరా వెంకటసుబ్బరాయుడు, తదితరులు.

### కావలిలో

## రైళ్ల నిలుపుదల జరిగేనా..?




గత పది సంవత్సరాలుగా కావలిలో సూపర్‌ఫాస్ట్ రైళ్ళ నిలుపుదల కొరకు తీవ్రప్రయత్నాలు చేస్తున్న వస్త్ర వ్యాపారుల, పట్టణ ప్రముఖుల ఆశలు నెరవేరేది ఎప్పుడో? అసలు కావలి రైల్వేస్టేషన్‌లో శబరి, పద్మావతి, యశ్వంతపూర్, శేషాద్రి సూపర్‌ఫాస్ట్ రైళ్ళ నిలుపుదల జరిగేనా? సుమారు 10సంవత్సరాల నుండి ఈ రైళ్ళ నిలుపుదలకు ప్రయత్నిస్తున్నా... ఇటీవలికాలంలో ఆ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా కావలి వస్త్ర వ్యాపారులు, ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అమరా వెంకటసుబ్బారావు, జిల్లా కన్వీనర్ తన్నీరు మాల్యాద్రిలు ఇటీవల మాజీశాసనసభ్యులు, రాష్ట్ర రాజధాని నిర్మాణ కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు ఆధ్వర్యంలో భారతీయజనతాపార్టీ సీనియర్ నాయకులు, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ముప్పవరపు వెంకయ్యనాయుడుని పలుమార్లు కలిసి కావలిలో రైళ్ల నిలుపుదల, వాటి అవసరాల గురించి వివరించి వినతి పత్రాలను సమర్పించారు. అలాగే కావలి బృందావనం కాలనీలోని కల్యాణ మండపానికి వచ్చిన రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణకు కూడా వినతిపత్రం అందజేశారు. గతంలో ఇదే సమస్యపై కేంద్ర రైల్వేమంత్రిని కూడా కలిసి రైళ్ళను ఆపించాలని కోరినట్లు సమాచారం. స్థానిక బీజేపీ నాయకులు ఎప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసినా రైళ్ళ నిలుపుదల గురించి కేంద్రంలోని ముఖ్యనాయకులతో చర్చించామని, త్వరలో ఆ రైళ్లు ఆపుతారని చెబుతూ వచ్చారు. ఆ మాటలతో ఇటీవల రైల్వే బడ్జెట్‌లో కావలికి అవకాశం కలుగుతుందని ప్రజలు ఆశగా ఎదురుచూసారు. కానీ, బడ్జెట్‌లో కావలి ఊసే లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇంత పెద్ద వస్త్ర మార్కెట్ కలిగిన కావలికి కనీస అవసరమైన సూపర్‌ఫాస్టు రైళ్లు ఆపేందుకు నాయకులు చర్యలు చేపట్టకపోవడంపై వస్త్ర వ్యాపారుల్లో కొంత నిరాశ ఏర్పడింది.

### ప్రకటనలకే పరిమితమైన నాయకులు

నెల్లూరు పార్లమెంటుసభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి వరుసగా మూడవసారి గెలిచినా కావలి నియోజకవర్గానికి ఆయన చేసిందేమీ లేదని, గతంలో కావలి ప్రజలు రైల్వే వంతెన పొడిగించాలని, పడమరవైపు టిక్కెట్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరినా ఇంతవరకు ఆ ఊసేలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీశాసన సభ్యులు, రాష్ట్ర రాజధాని నిర్మాణ కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు కూడా పలు సందర్భాల్లో రైళ్లను ఆపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో సాధ్యం కాలేదు. అంతకుముందు మాగుంట పార్వతమ్మ, మాగుంట శ్రీనివాసులురెడ్డిలు రైళ్ల నిలుపుదలకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ప్రస్తుత కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రైళ్లను ఆపే క్రమంలో పలువురు కేంద్రమంత్రులను కలిసినా ఫలితం కానరాలేదు. కావలిలో అతిముఖ్యమైన అవసరాలైన సూపర్‌ఫాస్టు రైళ్ల నిలుపుదల, స్టేషన్‌లో కాలినడక వంతెన పొడిగింపు, స్టేషన్‌కు పడమరవైపు టిక్కెట్ కౌంటర్‌ల ఏర్పాటు వంటి పనులు జరగకపోవడానికి గల కారణం స్థానిక నాయకుల లోపమా? కావలికి పట్టిన శాపమా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రైతులు సంతోషంగా ఉండాలి

**- ఎంపి రాజమోహన్‌రెడ్డి**



ఆధునిక పద్ధతులను ఉపయోగించుకుని రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన వ్యవసాయశాఖ ద్వారా మంజూరైన వరికోత యంత్రాన్ని బుడంగుంటకు చెందిన శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర గ్రూపు సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా అధునాతన విధానాలను పాటించాలన్నారు. తన ఎంపి నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించే విధంగా వ్యవసాయాధికారులు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ ద్వారా 50% రాయితీతో అందిస్తున్న యంత్రాల ద్వారా లాభసాటి వ్యవసాయం చేయాలని సూచించారు. వరికోత యంత్రం పొందిన రైతులు తమ వరికోతను పూర్తి చేసుకుని గ్రామంలో మిగిలిన రైతులకు కూడా ఉపయోగించాలన్నారు. వరికోత యంత్రం ఖరీదు 20,90,000రూపాయలు కాగా 50% రాయితీ పోను 10,90,000రూ॥లు రైతులు చెల్లించాల్సి ఉంటుందని వ్యవసాయాధికారి యం.సురేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ కె.సాంబశివరావు, ఎంపిడిఓ లింగారెడ్డి, వైసిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.


## మహా ప్రస్థానం



శ్రీమతి జొన్నలగడ్డ లక్ష్మి

మా తల్లిగారైన
శ్రీమతి జొన్నలగడ్డ లక్ష్మి
(జొన్నలగడ్డ మార్కండేయులు భార్య)
మే నెల 23వ తేది
తెల్లవారు ఝామున మృతి చెందారు.
జూన్ 4వ తేదీన మా స్వగృహమునందు
ఆఖరిక్రియలు జరుగును.
తెలియజేయడమైనది.

జొన్నలగడ్డ కోణార్క
'ప్రణుతి'
భాష్యకార్లవారివీధి ,పెద్దబజారు, నెల్లూరు.
సెల్ : 93 93 62 7075
90 00 75 6475


### లైఫ్ కేర్‌లో...

## అపోలో డాక్టర్ల వైద్యసేవలు



కావలి ప్రజల సౌకర్యార్థం లైఫ్ కేర్ ఆసుపత్రిలో అపోలో డాక్టర్ల వైద్యసేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు లైఫ్ కేర్ ఆసుపత్రి నిర్వాహకులు డా॥ సిహెచ్ ప్రసాద్, డా॥ నళినీపద్మలు తెలిపారు. ఆదివారం స్థానిక క్రిష్టియన్ పేటలోని లైఫ్‌కేర్ ఆసుపత్రిలో అపోలో డాక్టర్లు గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాల వ్యాధిగ్రస్తులను పరీక్షించి వారికి సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ కావలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కోసం దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా కావలిలోనే అధునాతనమైన పరికరాలతో ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ విజయ్ అమర్‌నాథ్‌రెడ్డి, డా॥ మాధవ్‌దేశాయి, అపోలో హెల్త్‌కేర్ ప్రతినిధి జె.ఏ.పాసాలు పాల్గొన్నారు.

## నెల్లూరు హాస్పిటల్స్ అధినేత
# డాక్టర్ విజయకుమార్ కన్నుమూత

నెల్లూరు అరవింద్‌నగర్‌లోని నెల్లూరు హాస్పిటల్స్ అధినేత డాక్టర్ విజయకుమార్ బుధవారం రాత్రి కన్ను మూశారు. ఆరోజు రాత్రి ఆసుపత్రిలో విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిన ఆయన గురువారం ఉదయానికి నిర్జీవమై ఉన్నారు. నిద్రలో వచ్చిన గుండె పోటుతో ఆయన మరణించారని కుటుంబసభ్యులు తెలిపారు. కాగా ఆయన మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ సహచర వైద్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కొంత గందరగోళం నెలకొంది. మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించి విచారించాలని కొందరు వైద్యులు కోరగా, కుటుంబసభ్యులు మాత్రం ఆయన మరణంపై తమకి ఎటువంటి సందేహం లేదని, గుండెపోటుతోనే ఆయన మరణించాడని, ఆయన మృతదేహాన్ని కర్నూలు మెడికల్ కళాశాలకు అప్పగిస్తామని చెప్పి పోస్టుమార్టంకు ఒప్పుకోలేదు. గురువారం రాత్రికి పోలీసులు కూడా ఈ విషయంపై ఏమీ తేల్చుకోలేకపోయారు.

డాక్టర్ విజయకుమార్‌కు నగరంలో మంచి గుర్తింపు వుంది. అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. 1992లో జరిగిన సారా ఉద్యమంలో ముందుండి నడిచారు. సుదీర్ఘకాలం జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడిగా ప్రజలను చైతన్యవంతం చేసేలా అనేక కార్యక్రమాలు చేపట్టారు. డాక్టర్ రామచంద్రారెడ్డి ఆసుపత్రిలో



చాలా ఏళ్లు పని చేసారు. కొన్నేళ్ల క్రితం అరవింద్‌నగర్‌లో నెల్లూరు హాస్పిటల్స్‌ను నెలకొల్పి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చేసారు. ఆయన మృతికి 'లాయర్' సంతాపం ప్రకటిస్తోంది.



## మానవత్వం చాటిన అరుణమ్మ

దిక్కు మొక్కు లేని అనాథను 9సంవత్సరాల క్రితం అక్కున చేర్చుకుని తన ఆశ్రమంలో ఆశ్రయం కల్పించింది పందిళ్లపల్లి అరుణమ్మ. అప్పటి నుండి ఆ వృద్ధురాలు(రత్నమ్మ) బాగోగులు ప్రియదర్శిని ఆశ్రమంలో నిర్వాహకురాలు చూసుకుంది. ఆ వృద్ధురాలు వడదెబ్బకు గురై ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేసుకుంటూ మరణించింది. ఏ దిక్కూలేని ఆ వృద్ధురాలికి పందిళ్లపల్లి అరుణమ్మ, పట్టాభిరామిరెడ్డి, హేమంత్‌రెడ్డి దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

## గుండాలకు గోల్డ్‌మెడల్




ఈ నెల 24వ తేదీ తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని తమిళ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో నెల్లూరు కెవిఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత గుండాల నరేంద్రబాబు పాల్గొని బాలసాహిత్యం, గేయాలు, బాలల సమస్యలు చిత్రణ అనే అంశంపై పత్రసమర్పణ చేసి సభికుల ప్రశంసలు అందుకున్నారు. ఈ అంశం ఐఎస్‌బిఎన్‌లో కూడా ముద్రించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యానగర్ లోని ఎన్‌బికెఆర్ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల తెలుగు రీడర్ డా॥ టి.మాలకొండయ్య కూడా పాల్గొని పత్రసమర్పణ చేశారు. కార్యక్రమ సమన్వయకర్తలైన డా॥ జాన్‌మాన్యూవేల్, డా॥ శివరాజ్‌లు గోల్డ్‌మెడల్, ప్రశంసా పత్రాలతో గుండాలను, మాలకొండయ్యను సత్కరించారు.



## తోట మనోహర్‌కు సన్మానం

క్రీడాపటంలో పొదలకూరుకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చాడంటూ రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన తోట మనోహర్‌ను బుధవారం కాపు, తెలగ బలిజ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పసుపులేటి రామ్మూర్తి, పొదలకూరు సర్పంచ్ నిర్మల, డాక్టర్ శ్రీహరి, జిల్లా బలిజ కాపు తెలగ సంఘం సభ్యులు బి.వి.యస్.గిరి, ఏ.మోహన్‌రావు, ఏ.ప్రభాకర్‌రావు, పొదలకూరు బిసి సంఘం అధ్యక్షులు ఊకోటి లక్ష్మీనారాయణ, కె.వెంకటేశ్వర్లు, నాగిశెట్టి దామోదర్‌రావు, పెంచలయ్య, దారా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఆర్‌జేసీలో నేతాజీకి ర్యాంకులు

2015 ఏపిఆర్‌జేసీ ఫలితాలలో తమ హైస్కూల్‌లో కోచింగ్ తీసుకున్న 20మంది విద్యార్థులకు ర్యాంకులు వచ్చినట్లు శ్రీ నేతాజీ పైలెట్ హైస్కూల్ కరస్పాండెంట్ యం.వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఎంఇసి గ్రూపులో పి.హరిబాబు 63వ ర్యాంకును, టి.చరణ్ కుమార్ 68వ ర్యాంకును, కె.విష్ణు 1483వ ర్యాంకును, సిఇసిలో డి.చిన్నలాలు 131వ ర్యాంకును, ఎంపిసిలో వి.సాయి 437వ ర్యాంకును, ఆర్.ఆనందకుమార్ 1390ర్యాంకును, ఎన్.రోహిత్ బాబు 2616వ ర్యాంకును, బి.హరిత 3101 ర్యాంకును, అలాగే బైపిసిలో ఎ.రాకేష్ 58వ ర్యాంకును, ఎన్.వెంకటమహేష్ 91వ ర్యాంకును, ఎం.శశాంక్ 179వ ర్యాంకును, షేక్ సుమయా 240వ ర్యాంకును, పి.హర్షదీప్ 394వ ర్యాంకును, ఎన్.పురుషోత్తం 265వ ర్యాంకును, బి.యశస్విని 347ర్యాంకును, జి.భరత్‌కుమార్ 697వ ర్యాంకును, వై.ముఖేష్ 841వ ర్యాంకును, జి.భార్గవ్ 1348వ ర్యాంకును, షేక్ ముల్లాఅబ్దుల్ 3899వ ర్యాంకును సాధించారు.

## ఎండకు పిండం పెట్టండి

**చిన్ని నారాయణరావు**
**నెల్లూరు**

ఎంతెంత ధైర్యం -
కడుపులో పిడిబాకులు పెట్టుకొని
విచ్చలవిడిగా దాడి చేస్తున్నదేమిటీ ఈ ఎండ
క్రోధమే అజెండాగా -
సెగలు పగలు విసురుతూ
జనాన్ని పిట్టల్లా కాల్చేస్తున్నదేమిటి రగిలే ఈ ఎండ
ఎండ ఇంత మిడిమాలమవ్వడం
ఏకచ్ఛత్రాధిపత్యంగా దహించి కర్ఫ్యూ విధించడం
ఎంతటి దారుణమో మరి
ఈ ఎండకు అలవికాని అధికారం
ఎవరిచ్చారో మరి.
చెట్లతో చుట్టి కట్టి పడవేయకుండా!
అడవుల జెండాల్లో కుత్తుకలు నరికేయకుండా!
ఎండ ఇంత క్రూర కరాళనృత్యం చేయడం
సహస్ర లోహ బాహువుల్తో జనాన్ని కౌగిలించుకోవడం
ఎప్పుడైనా కన్నామా... మరెప్పుడైనా విన్నామా
ఎండకు మూకుమ్మడిగా పిండం పెట్టండి
ప్రతి మనిషీ ఓ మొక్కై చేవతో ఎదిగి
నేలతల్లి గుండెల్లో మానై ఒదిగి
ఎండకు చేతులెత్తి దండం పెట్టండి
సతత హరితాన్ని శిరస్త్రాణంగా ధరించి
శీతల సమీరాల్ని భూమాత తనువంతా పారించి
ఎండను జయించి...!

## ఐఎస్‌ఓ సర్టిఫికెట్ సాధించిన విశ్వసాయి




నెల్లూరు మాగుంట లే అవుట్‌లోని విశ్వసాయి జూనియర్ కళాశాలకు ఐఎస్‌ఓ 9001:2008 సర్టిఫికెట్ లభించింది. నెల్లూరు జిల్లాలో ఇంటర్మీడియట్ స్థాయిలో ఐఎస్‌ఓ సర్టిఫికెట్ రావడం ఇదే ప్రథమమని, తమ కళాశాల ఈ ఘనత సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందని కళాశాల ఛైర్మెన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, వైస్ ఛైర్మెన్ జి.కృష్ణమోహన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలను స్థాపించిన అనతికాలంలోనే ఉన్నత లక్ష్యాలను సాధించామని, మెడిసిన్, ఇంజనీరింగ్ విభాగాలలో అత్యధిక మందికి ప్రవేశాలు కల్పించామని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్‌లో రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంకును, ఎంసెట్‌లో 18వ ర్యాంకును, 22వ ర్యాంకును, జిప్‌మర్‌లో జాతీయ స్థాయి 46వ ర్యాంకును, ఏఐఐఎంఎస్‌లో 119వ ర్యాంకును, ఏఐపిఎంటిలో 399వ ర్యాంకును, మణిపాల్ ఎంట్రన్స్‌లో 521ర్యాంకును స్వాధీనం చేసుకుని జాతీయ స్థాయిలో సత్తా చాటామని వారు పేర్కొన్నారు.

## వైయస్‌ఆర్ జిల్లా?

(మొదటి పేజీ తరువాయి)

ఈ పరంపరలోనే ఇంకో అడుగు వేయబోతున్నారు. వైయస్‌ఆర్ జిల్లాగా వున్న కడప జిల్లాకు తిరిగి పాతపేరునే పెట్టాలని పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. పూర్వం కడప దేవుని గడపగా ప్రసిద్ధి గాంచింది. ఈ పట్టణానికి కడప అనే పేరు కూడా దేవుని గడప మూలంగానే వచ్చింది. 2009లో వై.యస్. మరణానంతరం ఆయన సొంత జిల్లా కడపకు ఆయన పేరు పెట్టాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు కడప జిల్లాకు వైయస్‌ఆర్ జిల్లా అని పేరు మార్చారు. కడప పట్టణానికి మాత్రం పేరు అలాగే వుంది. కడప జిల్లా ప్రజలకు వైయస్ దేవుడి క్రిందే లెఖ్ఖ. తరతరాలుగా కడప జిల్లా ఎంతో వెనుకబడిపోయి వుండింది. వై.యస్. ముఖ్యమంత్రి అయ్యాకే ఆ జిల్లా రూపురేఖలు మారాయి. కడప జిల్లాను ఆయన పూర్తిగా అభివృద్ధి బాట పట్టించాడు. ఫ్యాక్షనిజంతో నలిగిపోయిన జిల్లాకు ప్రగతి సొగసులు దిద్దాడు. ఈ జిల్లాకు వై.యస్. చేసినంత ఉపకారం ఇంతవరకూ ఎవరూ చేసి ఉండరు. కడపజిల్లాకు వై.యస్. పేరు పెట్టడాన్ని ఆక్షేపించాల్సిన పనే లేదు.

చంద్రబాబు సీఎం అయ్యింది మొదలు చూపంతా వైయస్‌ఆర్ జిల్లా పేరు మీదే పడింది. ఆ జిల్లాకు వైయస్‌ఆర్ పేరు తొలగిస్తేనేగాని ఆయన కడుపు మంట తగ్గేటట్లు లేదు. మహానాడు తర్వాత 'దేవుని గడప' అనే పాత సెంటిమెంట్‌ను తెరమీదకు తెచ్చి వైయస్సార్ జిల్లా పేరును తొలగించబోతున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేత ఈ ప్రతిపాదన పెట్టించబోతున్నారు. మహానాడు తర్వాత కొద్ది రోజుల్లోనే వైయస్‌ఆర్ జిల్లాను తిరిగి కడపజిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే పార్టీలతో పనిలేకుండా వైయస్‌ను అభిమానించే ప్రతి ఒక్కరూ ఆవేదన చెందడం ఖాయం.

## పెత్తనం రవిచంద్రులదే

(మొదటి పేజీ తరువాయి)

సోమిరెడ్డి, బీద రవిచంద్రలు కార్యకర్తలకు అందుబాటులో వున్నా ఏ పనీ చేయడానికి పవర్ లేకుండాపోయింది. ఇప్పుడు ఎమ్మెల్సీల రూపంలో వారి చేతికి పవర్ వచ్చింది. ఖచ్చితంగా ఆ ప్రభావం చూపగలరు. ఒకరు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు... ఇంకొకరు పార్టీ జిల్లా అధ్యక్షులు. పార్టీ పరంగా కీలక పదవుల్లో ఉన్నారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ద్వారా అధికారం కూడా తోడయ్యింది. కాబట్టి ఇక జిల్లా తెలుగుదేశం పార్టీ అంతా కూడా వీరి చేతుల్లోనే నడవబోతోంది. మంత్రి నారాయణ డమ్మీగా మారబోతున్నాడు. జిల్లా తెలుగుదేశం కేడర్ అంతా కూడా ఇక వీళ్లిద్దరి వద్దే కేంద్రీకృతం కాబోతుంది.

## కార్యకర్తల్లో నిర్వేదం

(5వ పేజీ తరువాయి)

రామకృష్ణ, బొల్లినేని రామారావు, డీసీసీబీ ఛైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, మాజీమంత్రులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, టి.రమేష్‌రెడ్డి, బల్లి దుర్గాప్రసాద్, పరసారత్నం, మాజీఎమ్మెల్యేలు బీద మస్తాన్‌రావు, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, కంభం విజయరామిరెడ్డి, పార్టీ నాయకులు గూటూరు కన్నబాబు, టి.అనూరాధ, బి.జ్యోత్స్నలత, దేశాయిశెట్టి హనుమంతరావు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడు, ఉక్కాల రాజేశ్వరమ్మ, బెజవాడ ఓబుళరెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, వేనాటి రామచంద్రారెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర జడ్.శివప్రసాద్, శింగంశెట్టి రవిచంద్ర, విజయ డెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలుగా నామినేట్ అయిన సోమిరెడ్డి, బీదలను కార్యకర్తలు సంయుక్తంగా సన్మానించారు. పదవుల్లో వున్న నాయకులు తమ ప్రసంగాలలో చంద్రబాబు పాలనను కీర్తించగా, పదవులు లేనివాళ్లు మాత్రం చాలా నిరాశగా మాట్లాడడం విశేషం.

# అభివృద్ధి యజ్ఞంగా ... నెల్లూరు నెక్స్ట్

## • మే 31న నెల్లూరులో రెండోవిడత సమావేశం

మన నెల్లూరుజిల్లాను మనం ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలన్న కేంద్రమంత్రి, నెల్లూరు ముద్దుబిడ్డ యం.వెంకయ్యనాయుడు ఆలోచనల్లో నుండి పుట్టిందే 'నెల్లూరు నెక్స్ట్'. నెల్లూరులో మనం పుట్టాం, పెన్ననీళ్లు తాగాం, ఈ నేలపై నడకలు నేర్చుకున్నాం. ఇక్కడనుండే ఎదుగుదలకు బాటలు వేసుకున్నాం. కాబట్టి మనకు ఎంతో చేసిన నెల్లూరుకు మనమూ ఎంతో కొంత సేవచేసి జన్మభూమి ఋణం తీర్చుకుందామన్న వెంకయ్య ఇచ్చిన పిలుపుకు నెల్లూరీయులంతా స్పందించారు. ఏప్రిల్ 25వ తేదీన నెల్లూరు, కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన 'నెల్లూరు నెక్స్ట్' కార్యక్రమంకు వివిధ రంగాల్లో దిగ్గజాలుగా ఉన్నవారంతా తరలివచ్చారు. నెల్లూరు అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలి. ఈ వేడిలోనే అభివృద్ధికి బాటలు వేయాలి.

నెల్లూరు నెక్స్ట్ అంటూ ఒకరోజు కార్యక్రమం పెట్టినందువల్ల వచ్చే ఉపయోగమేమీ లేదు! అభివృద్ధి నిరంతర యజ్ఞం. 'నెల్లూరు నెక్స్ట్' అంటూ ఒక సమావేశం పెట్టగానే నెల్లూరుకు అభివృద్ధిలో ఫస్ట్ ప్లేస్ రాలేదు. ఆ స్ఫూర్తిని కొనసాగించాలి. ఈ పరంపరలో భాగంగానే వెంకయ్యనాయుడు చొరవతోనే 'నెల్లూరు నెక్స్ట్' రెండో విడత సమావేశాన్ని ఈ నెల 31వ తేదీన నెల్లూరు జడ్పీ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు నిర్వహించడానికి సంకల్పించారు. మొదటి విడత చర్చించిన అంశాలు, వాటిపై జరిగిన పరిశోధన, పని వివరాలను ఈ సమావేశంలో చర్చించే అవకాశముంది. అలాగే జిల్లా కలెక్టర్‌ను, ఇతర ఉన్నతాధికారులను కూడా నెల్లూరు అభివృద్ధికి సంబంధించి స్పష్టమైన ప్రతిపాదనలతో ఆ సమావేశానికి రావాలని వెంకయ్య ఆదేశించినట్లు తెలుస్తోంది. 'నెల్లూరు నెక్స్ట్' అనే ఒక సంకల్పానికి వెంకయ్య శ్రీకారం చుట్టారు. ఈ సంకల్పబలంతోనన్నా అభివృద్ధి వైపు మళ్లీ అడుగులేద్దామని ఆశిద్దాం!



తిరుమల తిరుపతి దేవస్థానాల ఛైర్మెన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మన నెల్లూరీయుడు, మాజీశాసనసభ్యుడు చదలవాడ కృష్ణమూర్తిని 'లాయర్' పత్రిక సంగ్రాహకుడు తుంగా శివప్రభాత్‌రెడ్డి(ప్రభు) మే 28వ తేదీ గురువారం హైదరాబాద్‌లో కలసి అభినందనలు తెలియజేశాడు. 'లాయర్' పత్రిక వ్యవస్థాపకులు కీ॥శే॥ తుంగా రాజగోపాలరెడ్డి గారితో వున్న స్నేహబంధాన్ని, ఆత్మీయ అనుబంధాన్ని చదలవాడ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# ఇంట్లో సెగ దెబ్బ!.. బయట వడదెబ్బ!


* అగ్నిగుండంగా మారిన జిల్లా
* ఎండల ధాటికి వందలాదిమంది బలి



*ఈ ఎండాకాలం..నిజంగా మండేకాలం అనిపించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాను భానుడు భగభగలాడించాడు. ఎండల ధాటికి జనం వణికిపోతున్నారు. పొద్దున్న నిద్ర లేచింది మొదలు సాయంత్రం దాకా ఒకటే ఎండ. అది ఎండంటే ఎండ కాదు..మంటే. వీధిలో నడుస్తుంటే నిప్పుల కుంపటి మీద నడిచినట్లే. ఇంట్లో వుంటే సెగ..బయటేమో భగభగ!. భరించలేనంత ఉక్కపోతతో అటు సెగదెబ్బ..బయటికొస్తే వడదెబ్బ!.. ఈ మాయదారి ఎండలతో జిల్లా అగ్నిగుండంగా మారిపోయింది. వీధుల్లోకి రావడానికి జనం భయపడిపోతున్నారు.*

గతంలో సింహపురీయులు 35 డిగ్రీల వేడికే అబ్బో.. ఎండలు మండిపోతున్నాయి దేవుడో అనేవారు. ఇప్పుడు ఆ 35 నుంచి ఎండాకాలం ప్రారంభం అవుతున్నట్లుంది. మే 15 దాకా 38 డిగ్రీలతో భగభగలాడిన ఎండలు, 19 నుంంచి ఏకంగా నిప్పులనే కురిపించాయి. 40 దాటిపోయి 45 డిగ్రీల దాకా వేడిమి పెరిగేప్పటికి జనం గజగజ వణికిపోయారు. ఈ ఎండల్లో బతికి బట్ట కట్టేది నిజమేనా అని హడలిపోయారు. చిన్నారులు, వృద్ధులే కాదు, యువకులు సైతం ఎండల్లో వెళ్ళాలంటేనే భయపడిపోతున్నారు. ఒకప్పుడు నెల్లూరును తుఫాన్‌ల జిల్లా అనేవారు. నవంబరు-డిసెంబరు నెలలు వచ్చాయంటే చాలు, కారుమబ్బులు కనిపిస్తే ఇక గాలీవాన వచ్చేసినట్లే వుండేది. ఇప్పుడు ఇది వడదెబ్బల జిల్లాగా మారిపోయిందా అనిపిస్తోంది. అయినా, ఇంత ఎండలు ఎప్పుడైనా చూశామా?.. వడదెబ్బ తగిలి మనుషులు పిట్టల్లా రాలిపోవడం ఎప్పుడైనా చూశామా?.. మే నెల మృత్యుమాసంగా మారి వందలాదిమందిని పొట్టనబెట్టుకోవడం ఎప్పుడైనా విన్నామా? ఈ నెల 19వతేది నుంచి 27వతేదీ దాకా కేవలం తొమ్మిది రోజుల్లోనే దాదాపు 300మంది దాకా ఈ వేసవిగాడ్పులకు, వడదెబ్బకు ప్రాణాలు కోల్పోయారంటే..ఈ మాయదారి ఎండలు ఎంత ఘోరంగా వున్నాయో వూహించుకోవచ్చు. చెట్లు చేమలన్నీ కొట్టేసి, రోడ్లనంతా ఎండలకు రాసిచ్చేసి, ఇప్పుడు ఎండలు అని బాధపడే కంటే, కనీసం రోడ్ల పక్కనైనా చెట్లను విరివిగా నాటుకోకపోతే ఇక నీడెలా వస్తుంది? ఇక సామాన్యులు ఎండలో నడవక ఇంకెక్కడ నడవాలి?.. నోరు తడారిపోతుంటే గుక్క తడుపుకునేందుకు నగరంలో సైతం కనీసం ముఖ్యమైన ప్రాంతాల్లో, జన సమ్మర్దం వున్న చోటుల్లో చలివేంద్రలు కూడా కనిపించని కలికాలం దాపురించింది. అయినా?.. ఏ ఎండలొచ్చినా ఎంతటి వానలొచ్చినా ఎవరికీ పట్టడం లేదు. ఎవరి దోవ వారిదే. మండే ఎండల్లో కాసిన్ని మంచినీళ్ళో.. చల్లని మజ్జిగనీళ్ళో దొరకడం లేదు కానీ, ఓఆర్ఎస్ ద్రావణాలకు మాత్రం కరువు లేదంటున్నారు. వడదెబ్బ తగలకుండా ఈ ద్రావణం దివ్యౌషధంలా పనిచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, వాటిని ఎంతమందికి ఇచ్చాం?..వడదెబ్బ నుంచి ఎంతమందిని రక్షించ గలిగాం?..ఇంకా ఎంతమందికని ఇవ్వగలం?.. అసలు, ఎవరికి వడదెబ్బ తగులుతుందో ముందుగానే ఎలా పసిగట్టగలం?.. ఏ మారుమూల గ్రామంలో ఏ వృద్ధురాలికో వడదెబ్బ తగిలితే తెలిసేదెట్లా?.. ఆ ద్రావణం ఆమెకు అందేదెట్లా?.. అసలు, వేసవికాలం వస్తున్నదనగానే ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సిన చర్యలు తీసుకోగలిగామా? రానున్న ఎండల తీవ్రత గురించీ, వడదెబ్బ ప్రభావం వగైరాలపై ముందుగానే జిల్లా వ్యాప్తంగా గ్రామగ్రామానా గట్టిగా ప్రచారం చేసివుంటే కొంతలో కొంతైనా ప్రయోజనం వుండేదేమో!... అయినా, దాహమైనప్పుడు బావి తవ్వుకునే పద్ధతి మారే వరకూ ఈ కష్టాలు తీరవు. ఎండ తీవ్రత బాగా పెరిగిపోయి వేడిగాలులు, వడగాడ్పుల దెబ్బకు రోజురోజుకూ చావుల లెక్క మాత్రం కొండవీటి చాంతాడంత పెరిగిపోతూనే వుంది. ఎన్ని నీళ్ళు తాగినా, తాగినవి తాగినట్టు ఆవిరైపోతుంటే, వంట్లో వున్న సత్తవంతా కర్పూరంలా హరించుకుపోతుంటే, ప్రాణమంతా పీల్చేస్తున్నట్లు కూర్చున్న మనిషి కూర్చున్నట్లు శవమైపోతుంటే.. ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది. ఎంతమంది వృద్ధులు, పసిపిల్లలు ఈ వడగాల్పులకు, వడదెబ్బకు ప్రాణాలు కోల్పోయారో!.. జిల్లాలోనే కాదు, రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి. ఏ పేపర్లో చూసినా, టీవీలో విన్నా వడదెబ్బ మరణాలే. వారి కుటుంబాల తాలూకు రోదనలే!.. రోజూ ఇదో చావు పద్దులా రాసుకోవాల్సిన దుర్గతి. కుటుంబాలకు జీవనాధారమైన వారు కాస్తా వడదెబ్బకు హరీమంటే ఇక ఆ కుటుంబాలకు దిక్కెవరు?.. మృతుల కుటుంబాల వేదనారోదనలకు అంతేలేదు. అధికారిక లెక్కల్లో మాత్రం జిల్లాలో వందకు లోపే వడదెబ్బ మరణాలని అంటున్నప్పటికీ, ఇప్పటిదాకా వచ్చిన సమాచారాన్నంతా మరోసారి విచారించి, నిర్ధారించుకుని మృతుల కుటుంబాలకు తక్షణం ఆర్థిక చేయూతనిస్తూ, తగు పరిహారం అందజేయడం కనీస మానవతా ధర్మం. ఆ ఇచ్చే పరిహారమైనా అసలైన బాధితులకు చేరితే సంతోషమే.

ఒక భారీ తుఫాన్ వచ్చినప్పుడో, ఏ పెనువిపత్తు వచ్చినప్పుడో కూడా ఇంతటి భారీ ప్రాణ నష్టం కనీవినీ ఎరుగం. కరువు, తుఫాన్లనే కాదు, వందలాదిమంది ప్రాణాలను కబళిస్తున్న ఈ 'మండుటెండల విపత్తు'ను కూడా జాతీయస్థాయిలో తీవ్రంగా పరిగణించాల్సి వుంది. ఈ వడదెబ్బల పెనువిపత్తు నుంచి ప్రజలను కాపాడాల్సివుంది. భవిష్యత్తులోనైనా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వేసవి విపత్తులపై శాస్త్రవేత్తలు, నిపుణులతో చర్చించి, వడదెబ్బ నివారణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల్సి వుంది. ప్రజల ప్రాణరక్షణకోసం ప్రభుత్వాలు ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.




Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com